పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 134 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 15-8-2026 పేజీలు 12 వెల 5/-

## వివాదాల్లేని భూములను..
# 22ఏ నుంచి తొలగిస్తాం

**జిల్లా కలెక్టర్లకు, రిజిస్ట్రార్లకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం**

**ఎవరి భూమి ఎక్కడికీ పోదు.. ఆందోళన వద్దు**

**క్యూర్ పరిధిలో ఈవీలుగా ఆటోల మార్పు**

**ఆటోకు రూ.లక్షన్నర సబ్సిడీ.. 200 కోట్లతో పథకం**

**నేడు రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ**

**ఏడు రకాల సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లింపు**

**హిల్ట్ పాలసీ దరఖాస్తులకు మరో 3 నెలల గడువు**

**మరో 7 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు**

**క్యాబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన పొంగులేటి**



**హైదరాబాద్, ఆగస్టు 14 మీడియా టుడే**
వివాదాల్లేని ఆస్తులు/భూములు నిషేధిత జాబితా (22ఏ)లో ఉంటే.. వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు, రిజిస్ట్రార్‌లకు ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని రెవె న్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములు/స్థలాలు కాకపోతే, ఆ భూములపై న్యాయస్థానాల్లో వివాదాలు లేకపోతే.. వాటిని నిరభ్యంతరంగా రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు అనుమతించాల్సిందిగా నిర్దేశించామన్నారు. ఒక్క అంగుళం భూమి కూడా ఎక్కడికీ పోదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. 22ఏ జాబితాకు సంబంధించి ఏదైనా అంశం మీడియా దృష్టికి వస్తే.. తన నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాలని, గంటలోపే స్పందిస్తానని అన్నారు. ఇప్పటికే కోర్ ఏరియా పరిధిలోని 46 మంది సబ్ రిజిస్ట్రార్‌లను ఆదేశాలు ఇచ్చామన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ, క్యూర్ పరిధిలో ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం, సన్నవడ్లకు బోనస్ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పంద్రాగస్టు రోజు మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల కుటుంబాలకు ఏకకాలంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గతేడాది డిసెంబరులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించినట్లుగానే ఈ ఏడాది కూడా డిసెంబరు 7, 8, 9 తేదీల్లో 'తెలంగాణ ఇన్వెస్‌మెంట్ థీమ్'తో సమ్మిట్ 2.0ను నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు వెల్లడించారు. దీనికోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంతులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, వివేక్‌లతో ఉపసంఘంతోపాటు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. రక్షణ, ఏరోస్పేస్, ఫార్మా రంగంలో పెట్టుబడుల స్వీకరణకు వీలుగా దీనిపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్ట్‌పలు, పరిశ్రమలు సాధించిన విజయాలు, కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మద్దతు ధరతోపాటు బోనస్ ఇచ్చేందుకు ఏడు సన్నవడ్ల రకాలను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. "దీనికోసం ఇప్పటికే రైతాంగానికి విత్తనాలు కూడా సరఫరా చేశాం. ఏడు వడ్ల రకాలను వ్యవసాయ శాఖ వద్ద రిజిస్టర్ చేసుకున్న వారినుంచి ఆయా రకాలను సేకరించేందుకు మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇవ్వాలని నిర్ణయించాం.

## రాజకీయ యుద్ధాలకు
# కోర్టులా?

**ఆళ్లపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం**

**ఏ రైతూ కోర్టుకు ఎందుకు రాలేదు?.. పరిహారం కోసం వారు పిటిషన్ వేశారా?**

**ఓ పార్టీ వ్యక్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు.. సమీకరణ అంటే సివిల్ కేసు కదా**

**క్రిమినల్ కుట్రగా మార్చడం రాజ్యాంగ విరుద్ధం.. దురుద్దేశంతోనే 'అమరావతి'పై కేసు**

**నిజమైన బాధితులు వస్తే న్యాయం చేస్తాం.. అమరావతి భూసమీకరణ కేసు కొట్టివేత**

**చంద్రబాబు, నారాయణలకు ఊరట.. హైకోర్టు తీర్పును సమర్థించిన సీజేఐ బెంచ్**



**న్యూఢిల్లీ, ఆగస్టు 14: మీడియా టుడే**
రాజధాని అమరావతి కోసం భూసమీకరణలో అక్రమాలు జరిగాయంటూ నమోదైన కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా పిటిషనర్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తీరుపై చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య బెంచ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది. రాజకీయ ప్రత్యర్థుల మధ్య జరిగే పోరాటాలకు న్యాయస్థానాలను వాడుకోవడం సరికాదని హితబోధ చేసింది. ఈ మేరకు ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. "అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన ప్రధాన కేసును హైకోర్టు ఇప్పటికే కొట్టివేసింది. ఆ తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ప్రధాన కేసు వీగిపోయిన తర్వాత, పబ్లిక్ డ్యూటీకి సంబంధించిన సెక్షన్ 166 వంటి తక్కువ స్థాయి నేరాల అభియోగాలతో మళ్లీ విచారణను కోరడం సహేతుకం కాదు. కేవలం రాజకీయ ప్రత్యర్థులు ఇచ్చిన ఫిర్యాదుతో దాఖలైన కేసుల్లో హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు" అని స్పష్టం చేసింది. రాజధాని నిర్మాణం కోసం 2016లో రైతుల నుంచి వ్యవసాయ భూములను సేకరించేందుకు ఏపీ ప్రభుత్వం భూసమీకరణ విధానాన్ని ప్రవేశపెట్టింది. భూమి ఇచ్చిన రైతులకు ఎకరానికి 1,000 చదరపు గజాల చొప్పున నివాస స్థలం, 250 చదరపు గజాల చొప్పున వాణిజ్య స్థలం అభివృద్ధి చేసి తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. రికార్డుల ప్రకారం 25 గ్రామాల్లోని 27,181 మంది భూ యజమానులు 35,215 ఎకరాల భూమిని ఇచ్చారు.

## మైనారిటీల బుజ్జగింపే
# కాంగ్రెస్ లక్ష్యమా?

- **సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం**
- **ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న ప్రభుత్వం**
- **హైడ్రా చర్యలపై ప్రశ్నల వర్షం**
- **ఓటు బ్యాంకు రాజకీయాల ఆరోపణ**



**హైదరాబాద్, ఆగస్టు 14 మీడియా టుడే**
పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రత్యేక వర్గాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించిన ఆయన, ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, అందుకే వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం వ్యాఖ్యానించినట్లు పేర్కొంటూ రాంచందర్ రావు విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం చట్టాలు, నిబంధనలను అందరికీ ఒకే విధంగా అమలు చేయాల్సిన బాధ్యత కలిగి ఉందని, కొందరికి ఒకలా మరికొందరికి మరోలా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో హైడ్రా చర్యల పేరుతో పేద హిందూ కుటుంబాల ఇళ్లను కూల్చివేస్తున్న సందర్భాల్లో ప్రభుత్వం ఎలాంటి సానుభూతి చూపడం లేదని ఆయన ఆరోపించారు. నిబంధనల ఉల్లంఘన పేరుతో చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, విద్యుత్ బిల్లులు చెల్లించని వారిపై మాత్రం సానుకూల వైఖరి అవలంబించడం ఎందుకని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఒకవైపు సామాన్య ప్రజలపై కఠిన చర్యలు తీసుకుంటూ, మరోవైపు మైనారిటీల సంక్షేమం పేరుతో వారు బిల్లులు చెల్లించకపోవడాన్ని సమర్థించేలా మాట్లాడటం కాంగ్రెస్ రాజకీయ స్వభావాన్ని ప్రతిబింబిస్తోందని రాంచందర్ రావు అన్నారు. ప్రజల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు ఉన్నాయని పేర్కొన్నారు. హిందువుల ప్రయోజనాలను పణంగా పెట్టి మైనారిటీలను ప్రసన్నం చేసుకునే బుజ్జగింపు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని ఆయన విమర్శించారు. గతం నుంచి ఇప్పటి వరకు అదే రాజకీయ విధానాన్ని కొనసాగిస్తోందని ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సమాజంలో విభజనలను ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మతం, వర్గం అనే తేడాలు లేకుండా వ్యవహరించాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పించే విధంగా పాలన సాగించాలని సూచించారు. ప్రజలందరినీ సమానంగా చూసే విధానమే రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## పట్టణాలు, గ్రామాల్లో
# తాగునీటికే పెద్దపీట!

**పారిశ్రామికావసరాలకు తర్వాతి ప్రాధాన్యం: సీఎం**

**రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి సద్వినియోగమే కీలకం**


**నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్య ప్రాజెక్టులు పూర్తి**

**పోలవరం వద్ద గండిపోశమ్మ గుడిని పరిరక్షించాలి**

**మార్చికల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ పూర్తి చేయాలి**

**డేటా సెంటర్లకు మూడున్నర టీఎంసీలు చాలు.. అయినా కొందరి దుష్ప్రచారం**

**జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**




**అమరావతి, ఆగస్టు 14 మీడియా టుడే**
రాష్ట్రంలో నీటి లభ్యత ఆధారంగానే (వాటర్ మూవ్‌మెంట్ ప్లాన్) ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యమివ్వాలని స్పష్టంచేశారు. పారిశ్రామికావసరాలకు ద్వితీయ ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లోటు వర్షపాతం నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వలను, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఈ సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో జల వనరుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా ప్రాధాన్య క్రమంలో చేపడుతున్న 36 ప్రాజెక్టుల పురోగతి, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగునీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక జలహారతి కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఎడమ కాలువ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈసీఆర్ఎఫ్ గ్యాప్-1 ఈసీఆర్ఎఫ్ గ్యాప్-2 పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇటీవల గోదావరికి 14 లక్షల క్యూసె క్కుల వరద వచ్చినా.. ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రాజెక్టు పనులు కొనసాగించామని తెలిపారు. డ్యాం సైట్ వద్ద రహదారులతో పాటు డ్యాం నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చికల్లా విశాఖ వరకూ ఎడమ ప్రధాన కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలన్నారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీరు నింపాలని సూచించారు. పోలవరం కుడి, ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. ఈ రెండు కాలువలకూ మంచి పేర్లు సూచించాలని అధికారులను కోరారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాలను పర్యాటకంగానూ తీర్చిదిద్దాలన్నారు. గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు, కృష్ణా డెల్టాకు అవసరమైనంత మేర తీసుకెళ్లేందుకు ఆస్కారం ఉందని.. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. డేటా సెంటర్లకు మొత్తంగా మూడున్నర టీఎంసీలు సరిపోతాయని, అయినా ఈ విషయంలో కొందరు లేనిపోని విమర్శలు, దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జల వనరుల శాఖ అధీనంలో ఉన్న భూములను సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 36 ప్రాధాన్య ప్రాజెక్టులనూ.. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని ఆదేశించారు.

# పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు
## రాజగోపాల్ వ్యాఖ్యలపై పీసీసీ ఘాటు హెచ్చరిక



**హైదరాబాద్, ఆగస్టు 14 మీడియా టుడే**
కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని, ఈ విషయాన్ని ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిని సహించబోమని స్పష్టం చేశారు. పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మహేష్ గౌడ్ హెచ్చరించారు. పార్టీ గీత దాటితే ముఖ్యమంత్రితో సహా ఎవరైనా ఒకటేనని పేర్కొన్నారు. క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో ఎలాంటి వెనుకంజ ఉండదన్నారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, వాటిపై తీసుకోవాల్సిన చర్యల అంశాన్ని పార్టీ అధిష్టానంతో చర్చిస్తానని తెలిపారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను బహిరంగ వేదికలపై చర్చించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డికి పార్టీ అధిష్టానం కొన్ని హామీలు ఇచ్చి ఉండవచ్చని మహేష్ గౌడ్ అన్నారు. అయితే పదవులు, మంత్రివర్గ విస్తరణ వంటి అంశాలపై తుది నిర్ణయం పార్టీ హైకమాండ్‌దేనని తెలిపారు. ఈ విషయాల్లో ఎవరికైనా ఓపిక అవసరమని సూచించారు.

# భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దు..
## ఎన్ఎస్ఏ అజిత్ డోభాల్ వార్నింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14: మీడియా టుడే**
భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ డోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఎన్ఎస్ఏ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ డోభాల్ ఈ డాక్యుసిరీస్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ డోభాల్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ టార్గెట్ అని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలపై భారత్ దీటుగా స్పందిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్‌తో పంపామని చెప్పారు. 'ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాము. భారత దేశ సహనాన్ని బలహీనతగా భావించి పొరపాటు చేయొద్దు. భారత్ ఎంతటి రిస్కైనా తీసుకోగలదు. పర్యావసానాలను లెక్క చేయకుండా దాడులు చేయగలదు' అని ఆయన అన్నారు. డోభాల్‌తో పాటు ఈ ఆపరేషన్ వెనకున్న పలువురు అధికారులు తమ అనుభవాలను ఈ డాక్యుమెంటరీలో వెల్లడించారు. శనివారం రాత్రి 9 గంటలకు డిస్కవరీలో, డిస్కవరీం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా భారత్ గతేడాది మే7న ఆపరేషన్ సిందూర్‌ను లాంచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పలు ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఆ తరువాత 88 గంటల పాటు ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. మే 10న పాక్ ప్రతిపాదించిన కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది.

## రాహుల్‌కు సభా హక్కుల
# ఉల్లంఘన నోటీసు

**అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఫిర్యాదు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 14: మీడియా టుడే**
ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సభా హక్కులను ఉల్లంఘించారని ఆరోపిస్తూ బీజేపీ ఎంపీలు లోక్‌సభ సెక్రటేరియట్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై సమాధానం చెప్పాలని సూచిస్తూ ఆ కార్యాలయం రాహుల్‌కు నోటీసు పంపించింది. పబ్లిక్ పరీక్షల్లో అనుచిత చర్యల నివారణ సవరణ బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రూల్ నెంబరు 353 ప్రకారం ముందస్తుగా నోటీసు ఇవ్వకుండానే అమిత్ షాపై తీవ్రమైన ఆరోపణలు చేశారని, అన్‌పార్లమెంటరీ భాషను ఉపయోగించారని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్, డాక్టర్ సంజయ్ జైశ్వాల్‌లు ఈ ఫిర్యాదు చేశారు. దీనిపై ఈ నెల 28లోగా సమాధానం ఇవ్వాలని సూచిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌కు నోటీసు పంపించింది.

# గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలి

**గోదావరి పుష్కరాల పై కేబినేట్ సబ్ కమిటి ఏర్పాటు**

**క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి డి. శ్రీధర్‌బాబు అధికారులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 14:** 26 జూన్ 2027 నుంచి 7 జూలై 2027 వరకు గోదావరి నది తీరం పుష్కర శోభతో విరాజిల్లేలా, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని గోదావరి పుష్కరాల పై ఏర్పాటు చేసిన కేబినేట్ సబ్ కమిటి సంకల్పించింది.పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం వెంబడి ఘాట్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, రవాణా, భద్రత, వైద్య సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేసి, దేశం నలుమూలల నుంచి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించింది.ఈ దిశగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి డి. శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగిన కీలక సమావేశం అధికారులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేసింది. ఈ సమావేశంలో మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.26 జూన్ 2027 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, వివిధ శాఖల సమన్వయం తదితర అంశాలపై సమావేశంలో కేబినేట్ సబ్ కమిటి ఛైర్మన్ శ్రీధర్ బాబు నేతృత్వంలోని మంత్రుల బృందం కూలంకషంగా చర్చించింది. దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బి, నీటిపారుదల, పోలీస్, టూరిజం, టిజిఎన్పిడిసిఎల్, వైద్యారోగ్యం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టమెంట్, గ్రామీణ నీటిపారుదల తదితర శాఖలు చేపడుతున్న పనుల వివరాలను మంత్రుల బృందం ఆరా తీసింది. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లు, శాఖల వారీగా కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులు మంత్రులకు వివరించారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, రవాణా, విద్యుత్, వైద్య, భద్రత తదితర సదుపాయాల కల్పనపై మంత్రులు ప్రత్యేకంగా శాఖల వారీగా చర్చించారు. పుష్కరాల ప్రారంభానికి ముందే అన్ని పనులను నాణ్యతతో, సమన్వయంతో పూర్తి చేసి భక్తులకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గోదావరి నదీ తీరాన వున్న నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పుష్కర ఘాట్లుగా తీర్చిదిద్దనున్న మొత్తం 67 కేంద్రాలను 3 అంచెల్లో అభివృద్ధి చేయనున్నట్లు కమిటి కన్వీనర్, దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ మంత్రుల బృందానికి వివరించారు. గోదావరి పుష్కరాల సమగ్ర ఏర్పాట్ల కోసం రూ. 1000 కోట్లతో వివిధ శాఖల పరిధిలో పనులు జరుగుతున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా కేబినేట్ సబ్ కమిటి ఛైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల పనుల పురోగతిని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. వీలుకాని పక్షంలో వర్చువల్ మీటింగ్ ల ద్వారా పనులను సమీక్షించాలని సూచించారు. గోదావరి పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డిగారు ప్రతిష్టాత్మక కార్యక్రమంగా భావిస్తున్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిని ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు డ్యాష్‌బోర్డు ద్వారా సమీక్షించేందుకు వీలుగా, శాఖల వారీగా చేపడుతున్న పనులు, పురోగతి తదితర వివరాలు అందుబాటులో ఉండేలా డ్యాష్‌బోర్డును రూపొందించాలని అధికారులను శ్రీధర్ బాబు ఆదేశించారు. గోదావరి పుష్కరాల నిమిత్తం స్పెషల్ ఫండ్స్ కావాలని పలువురు ప్రజాప్రతినిధుల నుంచి వినతుల వస్తున్నందున ఈ విషయమై ముఖ్యమంత్రిగారితో చర్చిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి తీర ప్రాంతం సుదీర్ఘంగా వున్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గోదావరి పుష్కరాలను వైభవోపేతంగా నిర్వహించాలని సూచించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు ఎంచుకున్న ప్రాంతాల్లో ఆయా క్షేత్రాల మహాత్మ్యాన్ని, చారిత్రక--ఆధ్యాత్మిక విశిష్టతను తెలియజేసేలా స్వాగత ద్వారాలు, ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఆయా క్షేత్రాల విశిష్టతను పరిచయం చేసేలా సమాచార బోర్డులు, దృశ్యరూప ప్రదర్శనలు ఏర్పాటు చేసి, గోదావరి పుష్కరాల వైభవం ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖలు పనులు పునరావృతం కాకుండా సమన్వయంతో చేయాలని సూచించారు.భక్తులకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే చికిత్స అందించడానికి వైద్యారోగ్య శాఖతో పాటు ముందుకు వచ్చే ప్రైవేట్ హాస్పిటళ్ళ సహకారం తీసుకోవాలని మంత్రి వైద్యారోగ్య శాఖకు సూచించారు. అనంతరం భక్తులు పితృదేవతలకు తర్పణాలు, పిండప్రదానాలు నిర్వహించడంతో పాటు కొబ్బరికాయలు కొట్టడం, ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు గోదావరి జలాల్లో కలవకుండా భక్తులకు అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పద్ధతులను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని, జలాల్లో కలిసిన ప్లాస్టిక్ వస్తువులను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు.గోదావరి పుష్కరాలకు లక్షలాదిగా యాత్రికులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. విఐపి, వివిఐపిలకు ప్రత్యేకంగా బారికేడ్స్ , స్నానఘట్టాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో గతంలో జరిగిన తోపులాట అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ శాఖ అధికారులు మంత్రులకు వివరించారు. ఐ అండ్ పిఆర్ తరఫున ప్రచార కార్యక్రమాలను గోదావరి పుష్కరాల ప్రారంభానికి ముందు నుంచే ప్రారంభించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డికి సూచించారు.గోదావరి పుష్కరాల ప్రారంభానికి ముందే గోదావరి నదీ తీరంలోని భద్రాచలం, ధర్మపురి వంటి ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో పుష్కర ఏర్పాట్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధికారులను ఆదేశించారు. పుష్కరాల సమయంలో పెరిగే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాత్కాలిక బస్ షెల్టర్లు, ప్రయాణికుల వెయింటింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను తీర్చిదిద్దాలని, శాశ్వత ఆర్టీసీ బస్ స్టేషన్లు లేని ప్రాంతాల్లో తాత్కాలిక బస్ స్టేషన్లు, ప్రయాణికుల హోల్డింగ్ ఏరియాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర ఏర్పాట్లను ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టిసి అధికారులకు నిర్దేశించారు. గోదావరి పుష్కరాలను ప్రతిబింబించేలా బస్ స్టేషన్లను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను ముందుగానే పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఘాట్లు, గ్రామాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షిస్తూ, పుష్కరాల కాలం పూర్తయ్యే వరకు పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు అవసరమైన సిబ్బంది, వనరులను అందుబాటులో ఉంచాలని అన్నారు. పుష్కరాల ఏర్పాట్లలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## నారాయణఖేడ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల
## విద్యార్థులకు యూనిఫామ్, షూలను వెంటనే పంపిణీ చేయాలి




ఆగస్టు 15వ తేదీకి ముందే పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా అమలు చేయకపోవడం బాధాకరం -- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కన్వీనర్ చిరంజీవి

నారాయణఖేడ్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్‌లు, స్కూల్ షూలను వెంటనే పంపిణీ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు.ఆగస్టు 15వ తేదీకి ముందే విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూలు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు వాటిని విద్యార్థులకు పంపిణీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వస్తువుల విషయంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు.జిల్లా స్థాయి నుంచి నారాయణఖేడ్‌కు యూనిఫామ్‌లు, షూలు పంపించినప్పటికీ వాటిని పాఠశాలలకు తరలించి విద్యార్థులకు అందించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా, దానిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.పేద ప్రజల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి వస్తువును ఆలస్యం చేయకుండా వెంటనే అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎంఈఓతో పాటు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నారాయణఖేడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫామ్‌లు, స్కూల్ షూలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఆగస్టు 15వ తేదీకి ముందే పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని చిరంజీవి కోరారు.-- సాతిని చిరంజీవిజిల్లా కన్వీనర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌సంగారెడ్డి జిల్లా

## మల్లంపల్లిలో ఘనంగా
## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మల్లంపల్లి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించిన**

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బైకాని మహేందర్ యాదవ్**



**మల్లంపల్లి ఆగస్టు 14 (మీడియా టుడే)**

మల్లంపల్లి జాతీయ రహదారి-163లోని అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని బస్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. “భారత్ మాతాకీ జై”, “వందే మాతరం” నినాదాలతో మల్లంపల్లి మండల కేంద్రం మారుమోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, మండల ఇన్‌చార్జి జీనుకాల కృష్ణకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. దేశ భద్రత, భవిష్యత్ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలసీ అండ్ రీసెర్చ్ కో-కన్వీనర్ స్వరూప, జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపు రమేష్, గంగిశెట్టి రాజకుమార్, గాదం కుమార్, మల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి, బండి బాబు, కొండ యుగంధర్, జనరల్ సెక్రటరీ ఎండిగ రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మామిడి రాజేందర్, గుంటుక సురేష్, రాగుల శ్రీకాంత్, గుండె కళ్యాణ్, బయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును
## కలిసిన ఆలేటి సంతోష్ రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 14మీడియా టూ డే**

బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఆలేటి సంతోష్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం హైదరాబాదులోనీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసం మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.అనంతరం హరీష్ రావు సంతోష్ రెడ్డి కి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని అన్నారు.రాజకీయంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ఆలేటి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మా ఆత్మీయులు మాజీ మంత్రి హరీష్ రావు నిండు మనసుతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్,నాయకులు, కరుణాకర్ రెడ్డి, నూనె కుమార్, చంద్రశేఖర్ రెడ్డి,దేవి రవీందర్,అహ్మద్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ వేదిక జిల్లా కమిటీ సమావేశం

**సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ ఆకుల సుభాష్ ముదిరాజ్**

**భూపాలపల్లి/ మీడియా టుడే ఆగస్టు 14**



భూపాల పల్లి జిల్లా కమిటీ సమావేశం ఈ నెల 16వ తేది ఆదివారము రోజున నిర్వహిస్తున్నట్లు సామాజిక న్యాయ వేదిక జిల్లా కన్వీనర్ ఆకుల సుభాష్ ముదిరాజ్ అధికార ప్రతినిధి దామెరుప్పులమధు స్వామి లు తెలిపారు భూపాల పల్లి జిల్లా లో 85%దళిత బహుజన జనాభా ఉన్నప్పటికీ దళిత బహుజన వర్గాలకు పదవులు అందని ద్రాక్ష గా మారాయని దళిత బహుజన వర్గాల ఐక్యత అధికారం కోసం సామాజిక న్యాయ వేదిక పనిచేస్తోందని దీని కోసం పూర్తి స్థాయిలో పని చేయాలని ఆసక్తి కలిగిన దళిత బహుజన కుల సంఘాల ప్రతినిధులు హాజరై తమ అమూల్యమైన సలహాలు అందించాలని సామాజిక న్యాయ వేదిక భూపాల పల్లి జిల్లా కన్వీనర్ ఆకుల సుభాష్ ముదిరాజ్ అధికార ప్రతినిధి దామెరుప్పులమధు స్వామి లుపిలుపునిచ్చారు

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో లోటుపాట్లకు తావివ్వొద్దు

**అధికారులు అప్రమత్తంగా బాధ్యతలు నిర్వర్తించాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా కలెక్టరేట్ ఆగష్టు14(మీడియా టుడే)**

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా, అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్ల పురోగతిపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది డ్యూటీ పాసులు, గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. మేడారం వనదేవతల ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, నూతన కలెక్టరేట్, పైలాన్, గట్టమ్మ ఆలయ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మేడారంలో వనదేవతల దర్శనం, తులాబారం, పింఛన్ల పంపిణీ కార్యక్రమాలతో పాటు నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం, సభా ప్రాంగణంలో చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతపై పూర్తి అవగాహన ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**మీడియా టుడే ఆగస్టు 14 త్రిపురారం( నల్లగొండ జిల్లా బ్యూరో )**

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఆటపాటలతో విద్యాబోధన: సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ

త్రిపురారం మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ అంగన్‌వాడీ కేంద్రానికి హాజరై చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటిస్తూ వారి చదువు, ఆరోగ్యం, పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ మాట్లాడుతూ చిన్నారుల ప్రాథమిక విద్యకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు. ఆటపాటల ద్వారా చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందిస్తూ, వారిలో సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు, క్రమశిక్షణ వంటి లక్షణాలను అభివృద్ధి చేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సదుపాయాలను అర్హులైన చిన్నారులు సద్వినియోగం చేసుకునేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య విషయంలో తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.దుస్తుల పంపిణీ కార్యక్రమంతో చిన్నారుల్లో ఆనందం నెలకొంది. సర్పంచ్ చేతుల మీదుగా దుస్తులు అందుకున్న చిన్నారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న విద్యా బోధన, పౌష్టికాహారం తదితర అంశాలను కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు పరిశీలించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనుముల నాగమణి పాపిరెడ్డి, వార్డు సభ్యుడు కుంచెం శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్ ఏలేశ్వరి, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో డ్రీమ్ వేవ్ గ్లోబల్ కన్సల్టెన్సీ ప్రారంభం

## డ్రీమ్ వే గ్లోబల్ - మీ విదేశీ విద్యకు సరైన మార్గదర్శి




**గజ్వేల్ ఆగస్టు 14 మీడియా టూ డే**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో విద్యార్థుల విదేశీ విద్య కలలను సాకారం చేసే లక్ష్యంతో డ్రీమ్ వేవ్ గ్లోబల్ కన్సల్టెన్సీని నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అనిల్ గౌడ్ శివ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే సమయంలో అనేక సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేము కూడా విదేశీ విద్య విషయంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాం. అలాంటి ఇబ్బందులు మరే విద్యార్థి ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో గజ్వేల్ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉండేలా డ్రీమ్ వేవ్ గ్లోబల్‌ను ప్రారంభించాం. విద్యార్థులు ఇండియా నుంచి విదేశాలకు వెళ్లే వరకు మాత్రమే కాకుండా విదేశాలకు చేరుకున్న తర్వాత కూడా అవసరమైన మార్గదర్శకత్వం సహాయ సహకారాలు అందిస్తాం. మా డ్రీమ్ వేవ్ గ్లోబల్ ద్వారా కెరీర్ కౌన్సెలింగ్ కోర్సు యూనివర్సిటీ ఎంపిక అప్లికేషన్ సహాయం ప్రొఫిషియెన్సీ టెస్ట్ మార్గదర్శకత్వం స్కాలర్‌షిప్ విద్యా రుణాల మార్గదర్శకత్వం వీసా సలహాలుడాక్యుమెంటేషన్ ప్రీ–డిపార్చర్ పోస్ట్–అరైవల్ సపోర్ట్ ఉద్యోగం ఇమ్మిగ్రేషన్ వసతి సౌకర్యాలపై మార్గదర్శకత్వం అందిస్తాం. విదేశాల్లో చదవాలనుకునే ప్రతి విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం అందించడం మా లక్ష్యం. విద్యార్థుల విదేశీ విద్య ప్రయాణాన్ని సులభతరం చేయడమే మా బాధ్యత. విదేశీ విద్యకు సంబంధించిన పూర్తి వివరాల కోసం గజ్వేల్ పట్టణంలోని డ్రీమ్ వేవ్ గ్లోబల్ కన్సల్టెన్సీని సంప్రదించండి అని తెలిపారు.

# గరిడేపల్లి మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు 80వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భిక్షం గౌడ్



**?గరిడేపల్లి మీడియా టుడే ఆగస్టు 14:**

?భారతదేశ 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గరిడేపల్లి మండల ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మరియు మీడియా టుడే సూర్యాపేట జిల్లా డెస్క్ ఇంచార్జ్ భిక్షం గౌడ్ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో మంది మహానీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఈ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఈ శుభసందర్భంగా స్మరించుకోవాలని కోరారు. ?మండల అభివృద్ధే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని, సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు. మండల ప్రజలందరూ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా, ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ గరిడేపల్లి మండల ప్రజలకు, మీడియా మిత్రులకు మరొకసారి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోదండరామాపురం ఎంపీపీస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు, బూట్ల పంపిణీ

**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్ట్ 14:**




మండల పరిధిలోని? కోదం దరామాపురం, ?ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఇందులో భాగంగానే కోదండరామాపురం గ్రామ పరిధిలోని ఎంపీపీస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు మరియు బూట్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ?గ్రామ సర్పంచ్ మచ్చ ముత్తమ్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులకు స్వయంగా యూనిఫాంలు, బూట్లు అందజేశారు. ?ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వసతులు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ?కార్యక్రమంలో పాల్గొన్న ?ఉప సర్పంచ్ వెన్న శ్రీనివాస్‌రెడ్డి?ఇతరులు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు. ?ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలపై గ్రామ ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు చిందిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన న్యాయవాది మొహీద్ పటేల్



**నారాయణఖేడ్:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజల ఐక్యతే దేశానికి బలమని అన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, దేశభక్తి స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని న్యాయవాది మొహీద్ పటేల్ పేర్కొన్నారు.

## తమకు విద్యా గ్రంధాన్ని అందించిన పాఠశాలను

# అందంగా తీర్చి దిద్దిన పూర్వ విద్యార్థులు




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియాటుడే,ఆగస్టు14: రావన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలకు మెరుగులు దిద్దిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న బడిని మర్చిపోకుండా, చదువుల తల్లిని గుర్తు చేసుకుంటూ ఆ పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు. రామన్నపేట నడిబొడ్డున కల కోల్పోయి ఉన్న పాఠశాల భవనానికి రూపురేఖలు మార్చారు. 1974-1976 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఇటీవల గోల్డెన్ జూబ్లీ వేడుకలను జరుపుకొని చదువు సంధ్యలు నేర్పిన పాఠశాలను బాగు చేయాలని నిర్ణయించారు. వీరిలో భాగంగా రామన్నపేటకు చెందిన బట్టె ఈశ్వర్ సొంత ఖర్చుతో పాఠశాల భవనానికి అందమైన రంగులు వేయించాడు. విరిగిపోయిన కిటికీలను బాగు చేయించాడు. అలాగే సోదరుడైన బట్టె లక్ష్మణ్ కూడా తన వంతు సాయం చేస్తామని ముందుకు వచ్చాడు. ఈ పాఠశాలకు బోర్డు అంటే ఎంతో అందంగా ఉంటుందని భావించి కొత్త బోర్డు ను తయారు చేయించాడు. ఇంకేముంది స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఈ పాఠశాల ఎంతో ముస్తాబై ఉంది. ఈ పాఠశాల అందమైన భవనంగా మారడానికి తోటి మిత్రులైన గోదాసు గోపాల్,ఆముద లక్ష్మణ్, ఆరె రమేష్,ఎండి అయూబ్,రహమాన్ కలిసి సహకారం అందించారు. గత నెల రోజుల నుండి సలహాలు సూచనలు అందజేస్తూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారు. ఏది ఏమైనా పూర్వ విద్యార్థులు తమకు విద్యా గ్రంధాన్ని అందించిన పాఠశాలను మరవకుండా బాగు చేసుకోవడం అందరికీ ఆదర్శం.

# సాగర్ ఎడమ కాలువకు నీళ్లు ఎప్పుడు

## తెలంగాణ రైతులకు నీటి కష్టాలు.. రాయలసీమకు నీటి తరలింపుపై మౌనమెందుకు?

### - హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం



**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 15:**

వర్షాభావ పరిస్థితులతో సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒకవైపు శ్రీశైలం--పోతిరెడ్డిపాడు మార్గం ద్వారా రాయలసీమకు నీటి తరలింపు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా.. మరోవైపు తెలంగాణ రైతుల పంటలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని వారు నిలదీశారు. ?శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో బోర్లు, బావులు ఎండిపోయి రైతులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. ?"అక్కడికి నీళ్లు.. ఇక్కడికి కన్నీళ్లు" ఎందుకు?: ఎడమ కాలువ కింద ఉన్న తెలంగాణ రైతుల దుస్థితిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ?ఎండిపోతున్న పంటలు: నీటి విడుదల ఆలస్యమైతే ఇప్పటికే నాట్లు వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ?భూగర్భ జలాల పరిరక్షణ: కాలువకు విడతల వారీగా నీటిని విడుదల చేసి చెరువులను నింపితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు తాగునీరు, పశువుల నీటి సమస్యలు కూడా కొంతవరకు తీరుతాయని పేర్కొన్నారు. ?అత్యవసర సమస్యగా పరిగణించాలి: రైతుల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా అత్యవసర సమస్యగా గుర్తించి ప్రభుత్వం తక్షణమే తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ?భారీ ఆందోళన హెచ్చరిక: సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ?కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కడియం స్వప్న వెంకటరెడ్డి, పెండెం వీరయ్యగౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పెండెం ధనయగౌడ్, వెంకటరాముడు గౌడ్, అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాని సైదులు ముదిరాజ్, శేషిరెడ్డి, రాజ్ మహమ్మద్, గోపాల్, మామిడి కాశయ్య, అంజయ్య, రెబ్బ శివ, వేణు, పిట్ట నర్సయ్య, చిట్యాల లింగయ్య, పెండెం శ్రీను, పెండెం వినోద్, పెండెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**దళిత కుటుంబాలు మంత్రి ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**దంపతులకు జీవితాంతం రుణపడి ఉండాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంటిపులి వెంకటేష్**



**కోదాడ, ఆగస్టు 14 (మీడియా టుడే)–:**

దళిత కుటుంబాలకు 60 శాతం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయడం అభినందనీయమని , మంత్రి ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులకు జీవితాంతం రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంటి పులి వెంకటేష్ కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు అన్నారు. 560 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు కడు పేద దళిత కుటుంబాలకు 60 శాతం ఇండ్లు అందజేసిన సందర్భంగా లబ్ధిదారులు పాలాభిషేకం నిర్వహించినట్లు వారు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో లక్షల ఖర్చుతో చేసే ఇంటి నిర్మాణం పేదలకు ఫ్రీగా అందజేయడం గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వంగూరి గోపి ,మాలోతు చైతన్య నాయక్, ఏసు పాదం , జిల్లేపల్లి నాగేశ్వరరావు, వంటి పులి శ్రీనివాస్ ,కాంపాటి పుల్లయ్య ,కుడుముల శ్రీను, ఏర్పుల శ్రావణ్, సిద్దెల రాంబాబు ,పగిడిపల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి చివరి తేదీ సెప్టెంబర్ 9

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు14:రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యసన కేంద్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం మరియు అధ్యయన కేంద్ర సమన్వయ అధికారి డాక్టర్ జె.చిన్న బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ లేదా దానికి సమానమైన ఓపెన్ ఇంటర్,ఐటీఐ,పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేసిన వారు ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీలో చేరేందుకు అర్హులని వారు తెలిపారు. రెగ్యులర్‌గా కళాశాలకు హాజరు కాలేక చదువును మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు,ప్రైవేట్ ఉద్యోగులు,గృహిణులు తమ విద్యను కొనసాగించేందుకు ఇది ఒక చక్కటి అవకాశమని అన్నారు. అభ్యర్థులు 10వ తరగతి,ఇంటర్ మరియు ఇతర విద్యార్హత ధ్రువపత్రాలతో యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని,రామన్నపేట డిగ్రీ కళాశాలలో ధ్రువపత్రాల పరిశీలన చేయించుకోవాలి. అనంతరం నిర్ణీత ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 9 అని తెలిపారు. మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం అధ్యయన కేంద్ర సహాయకులు ఎస్. ఆంజనేయులు --సెల్ :- 7382929781 ను సంప్రదించాలని కోరారు.

# పోలీసు అధికారుల సంఘానికి నూతన కార్యవర్గం

### - సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా పనిచేయాలి: ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14 (మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభినందిస్తూ పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారం, పరస్పర సమన్వయం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ఐక్యత, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తూ విధి నిర్వహణలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని నూతన కార్యవర్గానికి సూచించారు. అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కృషికి జిల్లా పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఏడూళ్ల బయ్యారం హెడ్ కానిస్టేబుల్ ఎస్. రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు, కొమరారం ఎస్ఐ పఠాన్ నాగుల్మీరా ఖాన్, కార్యదర్శిగా ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా కొత్తగూడెం వన్‌టౌన్ పీసీ బి. శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డీఏఆర్ పీసీ కె. వీరేష్ కుమార్, కోశాధికారిగా కొత్తగూడెం ట్రాఫిక్ పీఎస్ హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. రఫీ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా భద్రాచలం పీసీ బి. రవీందర్, కొత్తగూడెం త్రీటౌన్ పీసీ వై. చిరంజీవి, దమ్మపేట పీసీ ఎ. శ్రీరామకృష్ణారెడ్డి, లక్ష్మీదేవిపల్లి ఏఎస్సై కె. కస్తూరి, ఏఆర్ పీసీ బి. కృష్ణయ్య, ఏఆర్ పీసీ ఎం. చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్ట్ 14**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రెండో రోజు ఎలకపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తే వెల్దుర్తి మండలంలోని విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. పాఠశాలను ఇతర ప్రాంతానికి తరలిస్తే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసి, స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ నెరవేరే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# ఉత్తరాఖండలోఖర్గేప్రసంగించిన వేదికనుశుద్ధిచేయటంప్రజాస్వామ్యానికే అవమానం

**శుద్ధిచేసినవారిపైవెంటనేఎస్సీ ఎస్టీఅట్రాసిటీకేసునమోదు చెయ్యాలి**

**నేలకొండపల్లిమండలమాల మహానాడుఅధ్యక్షుడు బట్ట పోతుల ప్రకాశం**



**నేలకొండపల్లి ఆగస్టు14 మీడియా టుడే ప్రతినిధి** రాజ్యసభ ముగింపు సమావేశంలోరాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలుచేశారు ఉత్తరాఖండ్ లో ర్యాలీ అనంతరంతను ప్రసంగించిన వేదికనుబీజేపీ వారు శుద్ధి చేసారని శుద్ధి చేసిన వారిని గుర్తించి వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నేలకొండపల్లి మండల మాల మహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం హెచ్చరించారు. ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు బీజేపీ నాయకులు,రాజ్యసభ చైర్మన్ తదితరులు అట్టి దుష్ట చర్యలను ఖండించారు. స్వాతంత్రం సిద్ధించి 80వ సంవత్సరంలో ఉన్నభౌతిక, మానసిక అంటరానితనం ఏస్థాయిలో ఉన్నదో ఈ ఘటన నిరూపిస్తున్నదని భాద్యులు పై చట్టపరమైన చర్యలు వెంటనే తీసు కోవాలని డిమాండ్ చేస్తూ ఇలాంటి వివక్షత చూపే భావజాలన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశాన్ని పాలించే భారతీయ జనతా పార్టీ నాయకులే ఇలాంటి సంఘటనలకు పాల్పడుతుంటే సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన ప్రశ్నించారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్ పార్టీలు ఇలాంటి సంఘటనలకు పాల్పడుతూ మతాన్నిరెచ్చ గొడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాఉం డాలంటే ఘటనకు పాల్పడిన వారిపైకఠినచర్యలు తీసుకోవాలని ప్రకాశం డిమాండ్ చేశారు.

# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తే కీలకం

**ఎస్పీ రోహిత్ రాజు-ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి**

**- గంజాయి హాట్‌స్పాట్లపై ప్రత్యేక నిఘా- సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు.**




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14 (మీడియా టుడే):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో వర్చువల్‌గా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్కు ప్రాధాన్యత ఇచ్చి నేరస్తులకు శిక్ష పడేలా పటిష్ఠమైన దర్యాప్తు చేపట్టాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భరోసా కేంద్రం, షీ టీమ్స్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి హాట్‌స్పాట్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగించాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు సీసీటీఎన్ఎస్ 2.0, నాట్‌గ్రిడ్ వంటి సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.రౌడీషీట్లు, మిస్సింగ్ కేసులు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.డయల్-100కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు సహాయం అందించాలని, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌పై నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.ఈ వర్చువల్ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించాలి

**తక్షణమే సమస్యను పరిష్కరించాలి**

**కార్మికుల జీతాలు తగ్గిస్తే భూపాలపల్లి మున్సిపాలిటీ స్తంభిస్తుంది -మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**భూపాలపల్లి/ మీడియా టుడే ఆగస్ట్ 14** భూపాలపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 152 మంది కార్మికుల వేతనాలను తగ్గించే చర్యలను బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెం.69 ప్రకారం వేతనాలు తగ్గించాలని హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయని, అయితే కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 152 మంది కార్మికులకు ఎలాంటి కోతలు లేకుండా పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మానం కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ, ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేయాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ చెప్పడం సమంజసం కాదన్నారు ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను తగ్గించడం ద్వారా వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం ఒక్కో కార్మికుడి వేతనం నుండి సుమారు రూ.1,000 నుంచి రూ.4,900 వరకు కోత పడే పరిస్థితి ఉందని, ఇది కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. సంవత్సరాలు గడిచే కొద్దీ నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు, ఇంటి ఖర్చులు పెరుగుతున్న సమయంలో వేతనాలు పెంచాల్సింది పోయి తగ్గించడం సరియైన పద్ధతి కాదు అని అన్నారు. ఆగస్టు14 వచ్చిన ఇప్పటి వరకు కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం దారుణమని, నెలంతా పనిచేసిన కార్మికులు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,అవసరమైతే కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానానికి ర్యాటిఫికేషన్ తీసుకుని 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్మికులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు తమ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలిపారు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి కీలక సేవలు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు కార్మికులే కదా అని తక్కువ అంచనా వేయొద్దు.వారి సమస్యను పరిష్కరించకపోతే మేమంతా కార్మికుల వెనుక నిలబడతామని,అవసరమైతే భూపాలపల్లి మున్సిపాలిటీని స్తంభింపజేసే విధంగా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనున్న నేపథ్యంలో, ఈరోజు సాయంత్రంలోగా కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించి,పాత పద్ధతిలో పూర్తి జీతాలు చెల్లించేలా ప్రభుత్వం మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చేయూత పెన్షన్‌దారులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలి**

**17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలి**

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. అడివయ్య**




**మెదక్ మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 14:** చేయూత పెన్షన్‌దారులను మోసం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. అడివయ్య ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 17న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.శుక్రవారం మెదక్ పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఏ. మల్లేశం అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం. అడివయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ ఇస్తామని, ప్రస్తుతం అందుతున్న పింఛన్లను పెంచి అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కొత్త పెన్షన్ల కోసం అర్హులైన వారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించలేదని విమర్శించారు.గత 32 నెలలుగా పెన్షన్ల కోసం 35.07 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. వృద్ధులు, బీడీ కార్మికులు పెన్షన్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అర్హులైన అనేక మంది వృద్ధులు దరఖాస్తు చేసుకునేందుకు ఎదురుచూస్తున్నప్పటికీ, కేవలం ఒంటరి మహిళలు, వితంతువుల నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరించడం సరికాదన్నారు. అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఆర్ఆర్ఆర్, కాలువల నిర్మాణంతో భూములు కోల్పోయిన నిర్వాసితులు వందల సంఖ్యలో ఉన్నారని, వారికి ఇప్పటికీ పరిహారం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. నర్సాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎందుకు పంపిణీ చేయలేదో జిల్లా కలెక్టర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అనేక ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ఏడాది వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ రహదారులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. వర్షాల కారణంగా చెరువులు, కుంటలకు గండ్లు పడిన ప్రాంతాల్లో మరమ్మతులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను ప్రజలకు అందించాలని అన్నారు. జిల్లాలోని రేషన్ షాపులకు ఇంకా రేషన్ బియ్యం సరఫరా చేయకపోవడంతో ప్రజలు రేషన్ షాపుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 3,100 మంది రైతులకు వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో అర్హులైన వృద్ధులు, బీడీ కార్మికులు, నిరుద్యోగులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎం. అడివయ్య పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా పార్టీ కార్యదర్శి కె. నర్సమ్మ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ. మల్లేశం, ఏ. మహేందర్ రెడ్డి, కె. మల్లేశం, బి. బాలమణి, బి. బస్వరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి నాగరాజు, సంతోష్, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పిలుపుమేరకు తీరంగా ర్యాలీ



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 14: రామన్నపేట,ప్రతినిధి** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణంలో తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య, మండల ఇన్చార్జి కొరివి శంకర్,స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య,మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్,బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్,గోపగోని ధర్మరాజు,మధ్యలపురి ఐలయ్య, జెల్లా లక్ష్మీనారాయణ,సిరిపురం ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష,రమేష్,మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్,రేపాక లింగస్వామి,గన్నెబోయిన మధు,బిజెపి నాయకులు సురివి హరిబాబు, రాపోలు రమేష్,సింగూ శంకర్ రెడ్డి,మచ్చ మహేష్, భైరబోయిన రమేష్, ఐలాపురం అశోక్,ఏనూతల సురేష్, పొట్టబత్తుల వెంకటేష్, చిన్నపాక స్వామి,అశోక్, వీరముల సత్యనారాయణ,గొరిగే గణేష్ రామన్నపేట జూనియర్ కాలేజ్ లెక్చరర్స్,మదర్ తెరిసా హై స్కూల్,వివేకానంద హై స్కూల్ ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య పంద్రాగస్టు దినోత్సవ వేడుకల కోసం ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్**



**నిజామాబాదు ఆగస్టు 14 (మీడియా టుడే ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, శనివారం ఉదయం 9.30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్ లో పంద్రాగస్టు వేడుకకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, బారికేడింగ్, సీటింగ్ అరేంజ్ మెంట్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు తదితర వాటిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన ఆకట్టుకునే రీతిలో ఉండాలని అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలో పాల్గొని, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకకు సైతం హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# TSF రాష్ట్ర కన్వీనర్‌గా ధనావత్ సందీప్ నియామకం





**మీడియా టుడే ఆగస్టు 14 త్రిపురారం (నల్లగొండ జిల్లా బ్యూరో )** త్రిపురారం మండలం మాటూర్ గ్రామానికి చెందిన ధనావత్ సందీప్‌ను తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్‌ఎఫ్) రాష్ట్ర కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా టీఎస్‌ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్‌ల చేతుల మీదుగా సందీప్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ధనావత్ సందీప్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్‌ఎఫ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సంఘటితం చేస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.విద్యార్థుల హక్కుల సాధన, సామాజిక న్యాయం, సమాన విద్యా అవకాశాల కోసం టీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మరింత బలమైన ఉద్యమాలను నిర్మించేందుకు కట్టుబడి ఉంటానని సందీప్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు కైలాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మర్లబడితే మట్టికొట్టుకుపోవడం ఖాయం

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**తెలంగాణ హక్కులు హరిస్తే....అంతు తెలుస్తా.**





**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 14.** కృష్ణా జలాలు ఆంధ్రులు తరలించుకుపోతుంటే అగ్రహోద్రుగ్రులై పోతురెడ్డిపాడు ముట్టడికి ఉప్పెనలా నాతో పాటు తరలి వచ్చిన రైతులకు,రైతుకూలీలకు,రైతు పక్షపాతులకు ,బి.ఆర్.ఎస్ శ్రేణులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. సహకరించిన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు.

# వందేమాతర గీతానికి 150 వసంతాలు

**80వ స్వాతంత్ర్య సంబరాల వేళ అద్భుత ఘట్టం- ప్రధాని మోడీ పిలు పుతో కదంతొక్కిన**

**విద్యార్థి విద్యార్థులు, యువత- " చిన్నంబావిలో వైభ వంగా సాగిన 'హర్ ఘర్ తిరంగా'భారీ ప్రదర్శన.**

**బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య.**

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 14**

భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' ఉద్యమం చిన్నంబావి మండల కేంద్రంలో శుక్రవారం జనసముద్రమై ఉప్పొంగింది. దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముంగిట నిలిచిన శుభవేళ.. జాతిని జాగృతం చేసిన 'వందేమాతరం' గేయం 150 వసంతాలు పూర్తి చేసుకున్న అమర స్ఫూర్తితో నిర్వహించిన ఈ తిరంగా యాత్ర అద్భుత ఘట్టాలకు వేదికైంది. బీజేపీ చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక చిన్నంబావి చౌరస్తా ప్రాంగణం నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా ప్రారంభమైంది.

**"కనువిందు చేసిన త్రివర్ణ పతాకం"**

ఈ మహోత్సవంలో జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కంటిచూపు మేర విస్తరించిన ఈ త్రివర్ణ పతాకాన్ని విద్యార్థులు, యువకులు,పార్టీ శ్రేణులు నడుస్తుంటే రోడ్డు ఇరువైపులా ఉన్న వీధులన్నీ దేశభక్తి రంగును పులుముకున్నాయి. 'భారత్ మాతా కీ జై', 'వందేమాతరం' నినాదాల తో చిన్నంబావి మండల కేంద్రంలోమార్మోగాయి. ఈ ట్రాక్టర్ భారీ ప్రదర్శన ప్రధాన వీధుల గుండా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలనుస్మరించుకునేందుకు ప్రధాని మోడీ ఈ యాత్రకు పిలుపునిచ్చారన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన మన జాతీయ జెండా నీడలో దేశ ప్రజలంతా ఏకతాటిపైకి రావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగేకార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తి గుండెల నిండా కలిగి ఉండాలని, దేశంపై ప్రేమ ఎల్లప్పుడు ఉండాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి జాతీయ జెండా యొక్క ఆవశ్యకత గూర్చి తెలియజేయాలని ఆయనపిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరూ తమ ఇంటి పైనఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న





మల్లయ్య బీజేపీ నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ ఎం లింగస్వామి కిరణ్ వెంకటస్వామి మండ్ల గోపాల్ ఎన్ బాలయ్య నాయుడు తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.మరియు స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని ఈ తిరంగా యాత్రను జయప్రదం చేశారు.

# సీఎం సభకు సర్వం సిద్ధం

**లక్ష మందితో సంగారెడ్డిలో రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ**

**ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి నుంచే 50 వేల మంది తరలింపు**

**వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా జర్మన్ షెడ్లు**

**ఐబీ చౌరస్తాలో నెహ్రూ, రాజీవ్‌గాంధీ విగ్రహాల ఆవిష్కరణ**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 14.**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సంగారెడ్డిలో పాల్గొననున్న భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. సుమారు లక్ష మంది జన సమీకరణతో సభను ఘనంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాట్లు ముమ్మరం చేశాయి. సీఎం పర్యటన నేపథ్యంలో సభా ప్రాంగణం, వేదిక, ప్రజల రాకపోకలు, భద్రత, పార్కింగ్, తాగునీరు, వర్షం నుంచి రక్షణ తదితర ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి శుక్రవారం పరిశీలించారు.సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సభ విజయవంతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గాల వారీగా జన సమీకరణపై దృష్టి పెట్టారు. ఇటీవల జరిగిన సమీక్షల్లోనూ భారీ జన సమీకరణ, సభా ఏర్పాట్లు, భద్రతా చర్యలపై చర్చించిన విషయం తెలిసిందే.సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను సుమారు లక్ష మంది ప్రజలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జగ్గారెడ్డి తెలిపారు. అయితే సంగారెడ్డి నియోజకవర్గం నుంచే సుమారు 50 వేల మంది సభకు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు.సీఎం సభను విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామితో ప్రతిరోజూ సభ ఏర్పాట్లపై సమీక్షిస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి ఐబీ చౌరస్తాలో మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీ విగ్రహాలను ఆవిష్కరించనున్నారని జగ్గారెడ్డి వెల్లడించారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొంటారని తెలిపారు.సీఎం పర్యటనలో భాగంగా జరిగే ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.వర్షం వచ్చినా సభకు ఆటంకం లేకుండాసంగారెడ్డిలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జగ్గారెడ్డి తెలిపారు.జర్మన్ షెడ్లను ఏర్పాటు చేస్తున్నామని, వర్షం వచ్చినా సభా ప్రాంగణంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల రాకపోకలకు అనుగుణంగా అవసరమైన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర సౌకర్యాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ,సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేసిన 10 మంది లబ్ధిదారులకు సీఎం స్వయంగా సభా వేదికపై కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందజేయనున్నట్లు ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులు వెల్లడించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చిందని జగ్గారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కోటి ఐదు లక్షల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు.సీఎంకు ఘన స్వాగతం,స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రభుత్వ కార్యక్రమమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతామని జగ్గారెడ్డి తెలిపారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పనిచేస్తున్నాయని చెప్పారు.సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, పార్కింగ్, రవాణా, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.భద్రతపై ప్రత్యేక దృష్టి,ముఖ్యమంత్రి పర్యటన కావడంతో పోలీసు శాఖ కూడా భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతోంది. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, సీఎం రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలను అధికారులు పరిశీలిస్తున్నారు. గతంలో హెలిప్యాడ్, సభా స్థలిని కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, జగ్గారెడ్డి పరిశీలించినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి.కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్,సీఎం రేవంత్‌రెడ్డి సభ నేపథ్యంలో సంగారెడ్డి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నాయకులు గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి ప్రజలను సమీకరించేందుకు కార్యాచరణ చేపట్టారు.సంగారెడ్డి నుంచే 50 వేల మంది వరకు తరలించే లక్ష్యంతో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటున్నారని జగ్గారెడ్డి తెలిపారు. సీఎం సభను భారీ విజయవంతం చేసి సంగారెడ్డి కాంగ్రెస్ బలాన్ని చాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్‌కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కిరణ్‌గౌడ్, కూన సంతోష్, షఫీ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు

# సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 14**

జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించిన కలెక్టర్, రోగులకు అందుబాటులో ఉన్న స్ట్రెచర్లు, వీల్‌చైర్లను పరిశీలించి వాటి వినియోగంపై అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్యూటీ డాక్టర్ల గదిని పరిశీలించి, దాని వినియోగం, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. తదుపరి దివ్యాంగుల ప్రత్యేక గుర్తింపు కార్డుల కేంద్రాన్ని(యూ డీ ఐ డీ ) సందర్శించిన కలెక్టర్, దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. యూ డీ ఐ డీ ప్రత్యేక గుర్తింపు కార్డుల కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని సీటీ స్కాన్ కేంద్రాన్ని పరిశీలించారు. సీటీ స్కాన్ కోసం వచ్చే రోగులు, వారి సహాయకులు వేచి ఉండేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రం వద్ద షెడ్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలపై ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అవసరమైన సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. అదేవిధంగా టిబి పరీక్షలు కూడా పెంచాలని సూచించారు ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనులు, అదనపు సౌకర్యాలు, అవసరమైన వైద్య పరికరాలు తదితర అంశాలపై పూర్తి వివరాలతో నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు మదనాపురం మండలానికి సంబంధించి ఇటీవల పాముకాటు కారణంగా ఒక బాలుడు మరణించిన ఘటనపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఆ ఘటనపై పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పాము కాటు వల్ల జిల్లాలో ఒక్క మరణం కూడా చోటు చేసుకోవడానికి వీల్లేదని, పాము కాటు సంబంధిత కేసుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎవరైనా పాముకాటుతో అత్యవసరంగా ఆసుపత్రికి వస్తే వెంటనే వారికి చికిత్స అందించి సంబంధిత ఇంజక్షన్లను వేసి ప్రాణాపాయం నుంచి తప్పించాలని ఆదేశించారు జిహెచ్ సూపరిండెంట్ చంద్రమోహన్, వైద్య అధికారులు జావేద్, తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి

# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 14**

కొత్తకోట మున్సిపాలిటీ, మదనాపూర్ మండలం దంతనూరు ప్రాంతాల్లో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, ఎప్పటికప్పుడు నీటిని తొలగించాలని సూచించారు. దోమల వృద్ధికి అవకాశం లేకుండా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడ అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది అందుబాటు, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు చేపట్టిన ముందస్తు ఏర్పాట్లపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టింపు, పంపిణీ పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. యూనిఫాం పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. తదుపరి మదనాపూర్ మండలం దంతనూరు గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలోని పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు అనంతరం దంతనూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలు, పారిశుద్ధ్య




నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, వైద్యాధికారి, ఆశా కార్యకర్తలు, పంచాయతీ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయిలో ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలి

**- ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14 (మీడియా టుడే):** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, జిల్లా ప్రజావాణి సూపరింటెండెంట్ రంగు రమేష్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి ఆపరేటర్లకు ప్రజావాణి నిర్వహణపై శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు మాట్లాడుతూ, ఆగస్టు 17 నుంచి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో మండల ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాల్లోనే ప్రజల నుంచి వినతులు స్వీకరించడం ద్వారా



జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం తగ్గి ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయని అన్నారు.ప్రతి వినతిని బాధ్యతగా నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని, ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు.జిల్లా ప్రజావాణి సూపరింటెండెంట్ రంగు రమేష్ మాట్లాడుతూ మండల ప్రజావాణికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి వినతిని సక్రమంగా నమోదు చేసి సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మండల స్థాయి ఆపరేటర్లకు ఫిర్యాదుల నమోదు, సంబంధిత శాఖలకు పంపిణీ, పరిష్కార ప్రక్రియ, ఆన్‌లైన్‌లో పురోగతి నమోదు తదితర అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు.


# రామకోటి రామరాజు దేశభక్తి అమోఘం

**ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి**

**1988 నాటి 1000నాణాలతో అద్భుతం**

**అరుదైన నాణాలతో అద్భుత జాతీయ జెండ**

**గజ్వేల్ ఆగస్టు 14మీడియా టూ డే**



చిన్న నాణం, చిన్న ప్రయత్నం కానీ సందేశం మాత్రం చాలా గొప్పది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మనకు కంటికి కనిపించని 38 సంవత్సరాల క్రితం 1988లో ఉపయోగించిన ఆనాటి చిన్న పది పైసల నాణాలతో జాతీయ జెండాను రూపొందించి అబ్బుర పరిచి తనకున్న అపారమైన దేశభక్తిని చాటుకున్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాక అధ్యక్షులు రామకోటి రామరాజు శుక్రవారం నాడు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి చిత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ఒక్క నాణం చూద్దామన్న దొరకవు.అలాంటిది 1000 నాణాలను సేకరించి 2రోజులు శ్రమించి 4అడుగుల పొడవుతో ఓ అద్భుత కళాకండాన్ని రూపొందించాడంటే తనకున్న దేశభక్తి ఎంత గొప్పదో అతను చిత్రించిన చిత్ర రూపంలో కనబడుతుందన్నారు.ఎన్నో రకాల జాతీయ జెండాలను చిత్రించి చిత్రం ద్వారా సందేశం ఇవ్వడం రామకోటి రామరాజుకే దక్కిందన్నారు. పండుగలు, పర్వదినాలలో దేవి దేవతలం చిత్రాలను, స్వాతంత్ర సమరయోధుల చిత్రాలను దేశ రాజకీయ నాయకుల చిత్రాలను చిత్రించి దేశభక్తి, దైవభక్తి చాటుకుంటున్న రామకోటి రామరాజును ప్రత్యేకంగా అభినందించారు.

## డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్ష


**మందమర్రి, ఆగస్టు 14,మీడియా టుడే**



మందమర్రి మండలం అదిల్ పేట్ గ్రామంలో హల్ద్వానీ ఘటనకు వ్యతిరేకంగా నిరసనహల్ద్వానీ ఘటనకు వ్యతిరేకంగా టీపీసీసీ ఆదేశాల మేరకు చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి మండలం అదిల్ పేట గ్రామంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న కార్యక్రమం జరిగిన ప్రదేశంలో "శుద్ధీకరణ" పేరుతో నిర్వహించిన చర్యను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు.మల్లికార్జున్ ఖర్గే గారికి సంఘీభావంగా, వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్ష నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ అదిల్ పేట్ పొన్నారం వెంకటాపూర్ మామిడిగట్టు చిర్రకుంట గ్రామాల సర్పంచ్ లు మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**నడిగూడెం, ఆగస్టు 14(మీడియా టుడే)–:**



2026–27 విద్యా సంవత్సరానికి గాను సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అధ్వర్యంలో నీట్ లాంగ్ టర్మ్ శిక్షణ ఇస్తున్నందున అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారిని (డిసిఓ) సిహెచ్. పద్మ కోరారు. హైదరాబాదులోని టీజీ ఎస్ డబ్ల్యు ఆర్ఎస్ ఫౌండేషన్ సి ఓ ఈ, చిలుకూరు లో బాలురకు 100 మందికి, మహేంద్ర హిల్స్ ఫౌండేషన్ సి ఓ ఈ లో బాలికలు 100 మందికి నీట్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 2025–26 సంవత్సరంలో బైపిసి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని తెలిపారు. అర్హులైన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 22 లోపు వెబ్సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసుకునేందుకు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వెబ్ సైట్ లో దరఖాస్తులను నింపాలని అనంతరం అన్ని ధ్రువపత్రాలను జతపరిచి దరఖాస్తులను డిసీఓలకు నిర్దేశించిన సమయంలో అందజేయాలని కోరారు. సొసైటీ వెబ్సైట్లో దరఖాస్తులను పొందవచ్చు అన్నారు.

## జిల్లాలో ఎరువులకు కొరత లేదు

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎరువుల సరఫరా తదితర అంశాలపై వివిధ శాఖల**

**అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**




**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 14**

జిల్లాలో పంటల సాగు కోసం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలో ఎరువుల సరఫరా, నిర్వహణ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్క్ ఫెడ్, మార్కెటింగ్, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ అధికారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సాగుకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా కావలసిన అన్ని ఎరువులు ఇక్కడే నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరకే విక్రయాలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల షాపుల్లో తనిఖీ చేయాలని సూచించారు. సమావేశం లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ స్కూల్స్ అధినేత ఎండీ. ఖాదర్ మృతికి ఎమ్మెల్యే పాయం నివాళి

**- విద్యారంగంలో ఖాదర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే.**

**మణుగూరు,ఆగస్టు14 (మీడియా టుడే):**



ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత ఎండీ. ఖాదర్ అనారోగ్యంతో మృతి చెందడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎండీ. ఖాదర్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యారంగంలో ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులు, సన్నిహితులకు తీరని లోటని అన్నారు.ఖాదర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు, మైనారిటీ విభాగం నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ×చీఖజ నాయకులు, యువజన, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ తుమ్మల-తిలక్

**-సమగ్రాభివృద్ధి సంక్షేమమే మంత్రి తుమ్మల ధ్యేయం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఖమ్మం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రీటౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ఖమ్మం నగరాభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించారన్నారు. ఖమ్మం నగరం జూబ్లీ క్లబ్ లో ఖమ్మం 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ నాయకులతో మీడియా సమావేశం శుక్రవారం నాడు జరిగింది. సమావేశంలో పలువురు నేతలతో కలిసి మాట్లాడిన తిలక్ ఖమ్మం 3 టౌన్ ఏరియా అభివృద్ధిపై సంక్షేమ పథకాలపై పూర్తి వివరాలను మీడియాకు తెలియజేశారు. ఖమ్మం నియోజవర్గంలో ఇప్పటివరకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 1177 లబ్ధిదారులకు గాను 1,78,36,532 రూపాయలను, అత్యవసర ఆరోగ్య పరిస్థితులలో అందించే ఎల్ ఓ సి లను 213 మందికి గాను 4,71,30,000 రూపాయలను మరియు సీఎంర్ఫ్ చెక్కులు 2365 మందికి గాను 7,27,90,000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ఖానాపురం ఊరచెరువు నుంచి ధంసలాపురం చెరువు వరకు 8.5 కి.మీ ట్రంక్ పైప్‌లైన్, ధంసలాపురంలో 44 ఎంఎల్‌డీ ఎస్ టి పి , పుట్టకోటలో 9.5 ఎంఎల్‌డీ ఎస్ టి పి నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసినాదే అని అన్నారు.అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కి రూ.200 కోట్లు మంజూరు, వర్షపు నీరు, మురుగునీరు వేరుగా ప్రవహించే స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు కూడా చేపట్టారని తెలిపారు.మున్నేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ కోసం రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్, రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు డ్రైనేజ్ నిర్మాణములు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఖమ్మంను ట్రాఫిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.మున్నేరుపై నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ఖమ్మం నగరానికి ఐకానిక్‌గా మారుతుందని తిలక్ చెప్పారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు ప్రతిపాదన, విజయవాడ–జగదల్‌పూర్ హైవేలో మార్పులు, పొన్నెకల్–ఇల్లెందు క్రాస్ కు రూ.120 కోట్లు, కోదాడ–ఖమ్మం 32 కి.మీ రోడ్డు, ఖమ్మం–కొరివి 37 కి.మీ రోడ్డు విలీన గ్రామాల్లో సి సి రోడ్లు, డ్రెయిన్ల కోసం ఇప్పటికే రూ.200 కోట్ల పనులు, మరో రూ.150 కోట్లు ప్రతిపాదన ఉందన్నారు. రూ.150 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ. రాష్ట్రంలోనే మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతున్నారన్నారు. చారిత్రక ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు రూ.15 కోట్లతో రోప్ వే నిర్మాణం, రాత్రి లైటింగ్, పచ్చదనం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్ 500 ఎకరాల్లో ఈకో పార్క్‌గా అభివృద్ధి చేశారని చెప్పారు. శిల్పారామం ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు.అమృత్ నిధులతో రూ.220 కోట్లు తీసుకొచ్చి తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలం సాగు తాగు నీటి కోసం సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ద్వారా మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టారని తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి తుమ్మల ఇటీవల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారని తిలక్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు, జిల్లా కోర్టు నిర్మాణం, ఖమ్మం శివార్లలో ఆలయాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిలక్ తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, త్రీ టౌన్ ప్రాంత తాజా మాజీ కార్పొరేటర్లు కొప్పర సరిత ఉపేందర్,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, దొన్వాన్ సరస్వతి రవి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీనరసింహారావు, కలిమెల భద్రయ్య, భోజడ్ల సత్యనారాయణ, యాసబోయిన శ్రీశైలం అదేవిధంగా డిసిసి ఖమ్మం నగర కార్యవర్గ సభ్యులు పత్తికొండ శ్రీనివాసులు, గెల్లా కృష్ణవేణి, బాలిని శ్రీనివాస్, దేవర వెంకన్న, ఎస్ కె జాకీర్, గుడ్ల శ్రీనివాసరావు, తోళ్ల కుటుంబరావు మరియు ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రైతులకు ప్యాక్స్‌లు వెన్నుదన్నుగా నిలవాలి

**ఎమ్మెల్యే డా: కవ్వంపల్లి సత్యనారాయణ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 14**

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం జరిగిన ఇల్లంతకుంట ప్యాక్స్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చైర్మన్ గా ఊట్కూరి వెంకట రమణారెడ్డి, వైస్ చైర్మన్ గా యాస తిరుపతి, డైరెక్టర్లు: సొల్లు కవిత, ఉప్పుల సంజీవరెడ్డి, సింగిరెడ్డి లక్ష్మి, కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోనేటి నర్సయ్య, ముక్కిస ఎల్లారెడ్డి, గుండా వెంకటేశం, ఎలుక అనిల్ కుమార్, ఏలేటి మాధవరెడ్డి, జాప బాల్ రెడ్డి, ఒగ్గు రమేశ్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందేలా చూడటమే పాలకవర్గాల ప్రధాన బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని, సన్న బియ్యం పంపిణీ, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు ప్యాక్స్‌ల ద్వారానే రైతులకు అందుతున్నాయన్నారు. రైతులకు ప్యాక్స్ లు వెన్నుదన్నుగా నిలవాలిపారదర్శకంగా వ్యవహరించి సంఘాన్ని ఆదర్శంగా నిలబెట్టాలి. అవినీతికి తావు లేకుండా, రైతు సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేలా పని చేయాలి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సహకార సంఘాలు రాజకీయాలకు అతీతంగా రైతుల ప్రయోజనాల కోసం పనిచేసినప్పుడే వాటి లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.




ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతానన్నారు .రైతుల నమ్మకాన్ని వమ్ము చేయనని ఆయన స్పష్టం చేశారు. చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నానో ఎరువుల వినియోగ సాంకేతికతపై క్షేత్ర ప్రదర్శన



**మందమర్రి, ఆగస్టు 14,మీడియా టుడే.**

మండలంలోని రైతులు నానో ఎరువులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచి, సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారిణి జి. కిరణ్మయి తెలిపారు.ఏ టీ ఎం ఏ (వ్యవసాయ సాంకేతికత నిర్వహణ సంస్థ) ఆధ్వర్యంలో "నానో ఎరువుల వినియోగ సాంకేతికత -- సమర్థవంతమైన పోషక యాజమాన్యం" అనే అంశంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నానో యూరియా, నానో డాప్ వంటి నానో ఎరువుల వినియోగ విధానం, పంట దశకు అనుగుణంగా పిచికారీ చేసే పద్ధతి, మోతాదు, పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.నానో ఎరువులను సిఫారసు చేసిన పంట మరియు పంట దశలో, లేబుల్‌పై పేర్కొన్న మోతాదు మరియు వ్యవసాయ శాఖ సిఫారసుల ప్రకారం మాత్రమే వినియోగించాలని అధికారులు సూచించారు. పిచికారీకి శుభ్రమైన నీటిని ఉపయోగించి, ఉదయం లేదా సాయంత్రం సమయంలో పిచికారీ చేయడం, ఇతర పురుగుమందులు లేదా ఎరువులతో కలిపే ముందు వాటి అనుకూలతను నిర్ధారించుకోవాలని తెలిపారు.ఈ క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు నానో ఎరువుల వినియోగంపై ప్రాయోగిక అవగాహన కల్పించడంతో పాటు, సమతుల్య పోషక యాజమాన్యం, ఎరువుల సమర్థవంతమైన వినియోగం మరియుస్థిరమైన వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. రాజశేఖర్, కృషి సఖిలు వసంత, లిఖిత, ఆయిల్ పాం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, అజయ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో విద్యార్థులకు పురుగులతో కూడిన మధ్యాహ్న భోజనం

**అధికారుల నిర్లక్ష్యంపై జనసేన నేతల ఆగ్రహం.**

**మందమర్రి, ఆగస్టు 14, (మీడియా టుడే ).**

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో పురుగులు రావడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని జనసేన పార్టీ యువసేన రాష్ట్ర అడహాక్ కమిటీ సభ్యులు మాయ రమేష్, తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నిర్వాహకులపై, సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నప్పటికీ, తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాత్రం నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా విస్మరించబడుతున్నాయని విమర్శించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనంలో తరచూ పురుగులు కనిపిస్తున్నాయని, దీంతో చాలామంది విద్యార్థులు భోజనం చేయకుండా ఆకలితోనే తరగతులకు హాజరవుతున్నారని తెలిపారు.ఈ సమస్యపై విద్యార్థులు పాఠశాల ప్రారంభమైన నాటి నుంచే ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి మార్పు కనిపించలేదని వారు పేర్కొన్నారు. పరిస్థితి మారకపోవడంతో కొందరు విద్యార్థులు ఇంటి నుంచే భోజనం తీసుకువస్తుండగా, మరికొందరు మధ్యాహ్న భోజనం చేయకుండానే రోజంతా గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం కారణంగా పథకం లక్ష్యాలు నీరుగారుతున్నాయని అన్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆ?



# స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**



ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. యువత విద్య, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో రాణించి దేశ ప్రగతిలో కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, యువత దేశానికి వెన్నెముక అని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, శాంతి, సామరస్యంతో ముందుకు సాగితేనే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. భారతదేశం ప్రపంచంలో మరింత శక్తివంతమైన, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# డిపిఆర్ఓ శ్రీనివాస్ సతీమణి మృతికి టియూడబ్ల్యూజే ఐజేయు నేతల సంతాపం




**సూర్యాపేట మీడియాటుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 14.**

సూర్యాపేట జిల్లా డీపీఆర్వో వల్లోజు శ్రీనివాస్ గారి సతీమణి వల్లోజు విజయలక్ష్మి అకాల మరణం చెందడంతో టియూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా నాయకులు వారి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీఆర్వో శ్రీనివాస్ ని పరామర్శించి, ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, విజయలక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్ కుమార్, సూర్యాపేట పట్టణ ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు రషీద్ షేక్, యూనియన్ నాయకులు కందుకూరి యాదగిరి, దుస్స చంద్రశేఖర్, సందీప్, రాము తదితరులు పాల్గొన్నారు. విజయలక్ష్మి మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, డీపీఆర్వో శ్రీనివాస్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ద్వారకుంట ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ



**కోదాడ,ఆగస్ట్ 14(మీడియా టుడే )-:**

కోదాడ మండల పరిధిలోని? ద్వారకుంట ?ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఇందులో భాగంగానే ద్వారకుంట గ్రామ పరిధిలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.?గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులకు స్వయంగా యూనిఫాంలు, బూట్లు అందజేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వసతులు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ ?కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏపీఎం వెంకయ్య, సీసీలు చిన్ని, పరిమళ ,నేలవేణి , ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు వార్డు నెంబర్లు పాలడుగుల జానీ, సర్వరాజు సురేష్, నాగేంద్రబాబు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు కాంగ్రెస్ నాయకులు - సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం రెండోవ రోజు ఉత్సాహంగా కొనసాగింది.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమం, మహిళలు, పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు. నాయకులు తమ వద్దకు వచ్చి సమస్యలను స్వయంగా తెలుసుకోవడం పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్లకు పోలీసుల షాక్ ట్రీట్‌మెంట్!

**రాత్రివేళ మహిళలే టార్గెట్ కట్టర్‌తో గొలుసులు కట్ చేసి పరారీ**

**8 మంది అరెస్ట్ 83 కేసుల నిందితుడు ముఠా నాయకుడు**

**రూ.26 లక్షల విలువైన బంగారం, బైక్‌లు స్వాధీనం**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 14: వినోద్ మీడియా టుడే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్‌లతో ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న ముఠాకు పోలీసులు చెక్ పెట్టారు. రాత్రివేళ ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలను టార్గెట్ చేసి, ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో మెడలోని బంగారు గొలుసులను కట్ చేసి క్షణాల్లో పరారవుతున్న చైన్ స్నాచింగ్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో 8 మంది నిందితులు పోలీసులకు చిక్కారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.ఒక్కడిపై 83 కేసులు ఈ ముఠాలో ప్రధాన నిందితుడు సున్నం నాగేంద్రబాబునాగేంద్ర (35) పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకంగా 83 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇతనితో పాటు అరెస్ట్ అయిన వల్లూరి శాంతరాజుపై 11 కేసులు, ఊర లింగయ్యపై 12 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**చైన్ కట్.. బైక్‌పై జంప్**

మహిళలు ఇళ్ల బయట నిద్రిస్తున్న సమయంలో నిందితులు రెక్కీ నిర్వహించేవారు. అదను చూసుకుని ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో బంగారు గొలుసులను కట్ చేసి, ముందుగానే చోరీ చేసిన ద్విచక్ర వాహనాలపై క్షణాల్లో అక్కడి నుంచి జారుకునేవారని దర్యాప్తులో తేలింది. చోరీ చేసిన బంగారాన్ని తమ వద్ద ఉంచుకోకుండా ముఠాకు సహకరిస్తున్న మహిళల వద్ద దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు.

**10 కేసుల గుట్టు రట్టు చేసిన పోలీస్ లు**

దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 10 కేసులకు సంబంధించి కీలక ఆధారాలు పోలీసులకు లభించాయి. నిందితుల నుంచి 6 బంగారు గొలుసులు, సుమారు 150 గ్రాముల బంగారం, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.26 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

**అసలైన అంతర్రాష్ట్ర నేరస్తుడు పరారి**

ఈ ముఠాలో మరో కీలక నిందితుడు తమ్మిశెట్టి బాలవీరస్వామి (50) ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు .పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలానికి చెందిన ఇతడిని అంతర్రాష్ట్ర నేరస్తుడిగా పోలీసులు గుర్తించారు. అతడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.వరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ప్రజల భద్రతకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని ఎస్పీ తెలిపారు.

# విద్యార్థులకు రూ.20 వేల విలువైన క్రీడా దుస్తుల పంపిణీ



మీడియా టుడే ఆగస్టు 14 త్రిపురారం

**(నల్లగొండ జిల్లా బ్యూరో )**

త్రిపురారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాయి రాజేష్, గా/శ్రీ పాల్వాయి సుధ, త్రిపురారం గారు పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.20,000/- విలువైన రంగురంగుల క్రీడా దుస్తులను బహుకరించారు.విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ క్రీడా దుస్తులను అందజేశారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రి, దుస్తులను అందించడం ద్వారా వారిలో క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల తరపున పాల్వాయి రాజేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల పట్ల ఆయన చూపిన ఆప్యాయత, సామాజిక బాధ్యతను అభినందిస్తూ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు కలిసి చిరు సత్కారం నిర్వహించారు.విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రోత్సాహం అందించడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి సహకారం అందిస్తున్న దాతలు, శ్రేయోభిలాషుల సేవలు పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని పాల్వాయి రాజేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఆక్సిజన్ మిషన్ అందజేసిన బీర్ల అనిత

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన తంద్ర పరుశురాములు సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,వారి సతీమణి,బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత మానవతా దృక్పథంతో స్పందించారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు అత్యవసరంగా అవసరమైన సుమారు రూ.25 వేల విలువైన ఆక్సిజన్ మిషన్‌ను బీర్ల అనిత అందజేశారు.ఈ సందర్భంగా పరుశురాములు మాట్లాడుతూ, తన సతీమణి అనారోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని ఆక్సిజన్ మిషన్ అందజేసిన బీర్ల అయిలయ్యకి, బీర్ల అనితకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహాయం తమ కుటుంబానికి ఎంతో అండగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అనిత మాట్లాడుతూ, బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని, ప్రజలకు ఎప్పుడు, ఎక్కడ ఆపద వచ్చినా వారికి అండగా నిలిచేందుకు ముందుంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం ద్వారా వారి కష్టాల్లో భాగస్వామ్యం కావడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ, అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న బీర్ల ఫౌండేషన్‌పై పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు.



# కుంభీ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీడీపీఓ అధికారి

**- పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం సర్పంచ్ హల్దే విజయ్ కుమార్.**





**కుంభీ ఆగస్టు 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సీడీపీఓ అధికారి సందర్శించి కేంద్రంలోని నిర్వహణ, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం గురించి వివరించారు.చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, బాలింతలు కూడా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలోని చిన్నారులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని, అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం గ్రామ సర్పంచ్ సీడీపీఓ ఇద్దరు కలసి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందుతున్న సేవలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.ఉప సర్పంచ్ గజానంద్, అంగన్వాడీ టీచర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయి గూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి- బీఆర్ఎస్

**ఆలేరు ఆర్సీ,ఆగస్టు14/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలోని పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని మోరీలను శుభ్రం చేయడంతోపాటు పనిచేయని వీధి దీపాలను బాగు చేయాలని కోరారు. గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని, సాయి గూడెం--మందనపల్లి రహదారిపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రవేశ మార్గాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అడ్డగోలుగా ఉన్న స్పీడ్ బ్రేకర్లను క్రమబద్ధీకరించాలని కోరారు.అలాగే రోడ్డుకు ఇరువైపులా మోరీలపై ఉన్న ఆక్రమణలను తొలగించి మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని, పాడుబడ్డ ఇళ్లలో వినియోగంలో లేని నల్లా కనెక్షన్లకు డమ్మీలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని కోరారు. సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్యదర్శి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీజని బాల్‌రాజు, కొండ చంద్రారెడ్డి, ముద్దేపాక నరసయ్య,గంగాధరి సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం విద్యార్థిపై భారీ వేపచెట్టు కొమ్మ కూలి మృతి

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బాగాయత్ పాఠశాల ఆవరణలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.పాఠశాల మైదానంలో విద్యార్థులు ఆడుకుంటుండగా ఆవరణలోని భారీ వేపచెట్టు కొమ్మ ఒక్కసారిగా విద్యార్థులపై కూలిపోయింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన విద్యార్థులను చికిత్స నిమిత్తం వివిధ ఆసుపత్రులకు తరలించారు.ఈ ఘటనలో హలిమా అనే విద్యార్థిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందింది.ఘటన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీబీనగర్ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.మృతి చెందిన విద్యార్థిని హలిమా కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.గాయపడిన పలువురు విద్యార్థులకు చికిత్స నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.విద్యార్థులపై చెట్టు కొమ్మ కూలి ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు.మృతి చెందిన హలిమా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# భువనగిరి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన ప్రమాదం పట్ల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**ప్రమాద ఘటనలో ఒక బాలిక మృతి చెందిన విషయం తెలిసి చలించిపోయిన మంత్రి**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా,వ్యక్తి గతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా**

**గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి**

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ప్రమాదం పై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ ను ఆరా తీశారు. భువనగిరి పట్టణంలోని బగాయత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలోపిల్లలకు ఆటల పోటీలు నిర్వహిస్తుండగా చెట్టు కొమ్మ విరిగి ప్రమాదవశాత్తు విద్యార్థినిలపై పడడంతో ఆరుగురు విద్యార్థినిలకు గాయాలయ్యాయని,అందులో ఒక బాలికకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయిందని మంత్రికి వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని,మంత్రి ఘటనపై విచారణకు ఆదేశించారు. బాలిక మృతి విషయం తెలిసి తీవ్రంగా చలించిపోయిన మంత్రి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా, వ్యక్తి గతంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులైన మిగతా విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. గాయపడిన చిన్నారులు త్వరగా కోలుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

# తాగునీటి బావి పూడ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి- హనుమంతరావు



**కోదాడ, ఆగస్టు 14 (మీడియా టుడే)-:**
కోదాడ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ ఎస్టి బజారులో ఉన్న మంచినీటి బావిని గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు పూడ్చారని వారిపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకొని బావిని పునర్దించాలని కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శు క్రవారం పరిశీలించి అనంతరం మాట్లాడారు కోదాడ మున్సిపల్ పరిధిలోని స్థానిక నాలుగో వార్డులో 50 సంవత్సరాల క్రితం ప్రజల దాహార్తి తీర్చేందుకు 60 గజాల భూమిని కొనుగోలు చేసి మంచినీటి బావిని తీసినారు ఆనాటి నుండి నేటి వరకు చుట్టుపక్కల ప్రజలు నిత్యవసర అవసరాలకు మంచినీటికి వాడుకుంటున్నారు 60 గజాల స్థలాన్ని కొంత భాగాన్ని ఆక్రమించుకోవడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపల్ అధికారులు ఉన్న బావిని పూడ్చిన వారిపై చర్యలు తీసుకొని బావి ప్రజల సౌకర్యార్థం బాగు చేయించాలని కోరారు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిని బావి పూడ్చిన వారిపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తమ్మర సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాదు, కొండ కోటేశ్వరరావు, మాజీ సర్పంచి సుల్తాన్ కాటయ్య, మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ రాయపూడి కాటమరాజు, నిడిగొండ కనకయ్య,పుల్లయ్య, వెంకటేశ్వర్లు,కాళేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# బొమ్మలరామారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగపూర్ గ్రామ సమీపంలోని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ లో తీరంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. అనంతరం రామలింగంపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించిన అనంతరం వేదిక కన్వెన్షన్ హాల్ ని ప్రారంభించినారు. ఇదే మండలం జలాల్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

# కళాకారులు సమాజంలోని సమస్యలపై అవగాహన కల్పించాలి-ఎలగందుల సిద్ధులు



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**
ప్రజా కళాకారులు తమ కళారూపాల ద్వారా ప్రజల సమస్యలను సమాజం ముందుకు లని, ప్రజలను చైతన్యపరిచే విధంగా కళను ఉపయోగించాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎలగందుల సిద్ధులు అన్నారు. యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెంలో జరుగుతున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా శిక్షణ తరగతులు రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎలగందుల సిద్ధులు మాట్లాడుతూ, కళాకారులు ప్రజల జీవితాలను, వారి సమస్యలను లోతుగా అర్థం చేసుకుని వాటిని పాటలు, నాటకాలు, నృత్యాలు తదితర కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సమాజంలో పేదలు,రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలను కళారూపాల్లో ప్రతిబింబించాలని సూచించారు. ప్రజల మధ్య పనిచేస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం, వాటిపై అధ్యయనం చేయడం ద్వారా మరింత ప్రభావవంతమైన కళారూపాలను రూపొందించవచ్చన్నారు. కళాకారులు తమ ప్రతిభను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా సామాజిక చైతన్యం కోసం వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో ప్రజా పాటలు, నాటకాలు, నృత్యాలు, డప్పు తదితర కళారూపాలపై శిక్షణ కొనసాగింది. కళారూపాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం, ప్రదర్శనలో భావవ్యక్తీ కరణ, బృంద సమన్వయం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కళాకారులు నిరంతరం సాధన చేస్తూ ప్రజా కళా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, నాయకులు మోతిలాల్, మామిడాల బాలమల్లేష్, ఇక్కిరి సహదేవ్, మేకల వెంకటేష్, ఆర్.ఉదయ్, పాకాల నరేష్, తలారి వెంకటేష్, చిరబోయిన కొమురయ్య, పాకాల సరితా, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ పథకానికి నూతన దరఖాస్తుల స్వీకరణ

**అర్హులైన వారు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్**




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్ధిదారుల నుంచి నూతన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు,ఒంటరి మహిళలకు చేయూత అందించే ఉద్దేశంతో పెన్షన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు పెన్షన్ పొందని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈనెల ఆగస్టు 31వ తేదీలోగా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు. అర్హత కలిగిన వారు ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.వితంతు పెన్షన్‌కు నూతన అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, భర్త మరణ ధృవపత్రంతో పాటు భర్త ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్, ఒక ఫోటో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌కు నూతన అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఫోన్ నంబర్,ఒక ఫోటో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఒంటరి మహిళల పెన్షన్‌కు నూతన అప్లికేషన్ ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, సంబంధిత ధృవపత్రం, కుల ధృవపత్రం జిరాక్స్, ఆధార్ ధృవపత్రం జిరాక్స్, ఫోన్ నంబర్, ఒక ఫోటో తదితర అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా మున్సిపాలిటీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చైర్‌పర్సన్ బిజన బాలమణి భాస్కర్ తెలిపారు. అర్హత ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని గడువు లోపు దరఖాస్తులు సమర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఆలేరు నడిబొడ్డున 60 ఏళ్ల జీవనాధారంపై వివాదం!

**మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేత -మడిగ స్థలంపై ఆక్రమణ ఆరోపణలు**

**నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకోలు**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని రంగనాయకుల గుడి ముందు ఉన్న 5--5 గల మడిగ స్థలంపై వివాదం నెలకొంది. ఈ స్థలాన్ని తమ కుటుంబం గత 60 ఏళ్లుగా హోటల్, చిన్న వ్యాపారాల ద్వారా జీవనాధారంగా ఉపయోగించుకుంటోందని గణగాని సంపత్ కుమార్ తెలిపారు.తన తాత గణగాని ఐలయ్య సుమారు 60 ఏళ్ల క్రితం అక్కడ హోటల్ నిర్వహించారని, అనంతరం తల్లిదండ్రులు గణగాని మల్లేశం, లక్ష్మి అదే స్థలంలో వ్యాపారం కొనసాగించారని చెప్పారు. వారి అనంతరం తాను కూడా అక్కడ చిన్న కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకునికుటుంబాన్ని ోషించుకున్నానని తెలిపారు. షాపు కూలిన తర్వాతే అసలు వివాదం! షాపు శిథిలావస్థకు చేరి కూలిపోయిన అనంతరం కట్టెగుమ్ముల విద్యాసాగర్ రెడ్డి ఆ స్థలాన్ని తన ఆధీనంలోకి తీసుకుని నీటి సంపు, బండలు మరియు కార్ పార్కింగ్ ఏర్పాటు చేశారని సంపత్ కుమార్ ఆరోపించారు.“సొంత ఇల్లు కూడా లేదు అదే మా కుటుంబానికి ఆధారం”తాను నిరుపేదనని, సొంత ఇల్లు కూడా లేకుండా భార్య, పిల్లలతో అద్దె ఇంట్లో నివసిస్తూ చిన్న కిరాణా దుకాణంతో జీవనం సాగిస్తున్నానని సంపత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.“ఆ స్థలం తిరిగి లభిస్తే మళ్లీ చిన్న వ్యాపారం చేసుకుని నా భార్య, పిల్లలను పోషించుకుంటాను. మా కుటుంబానికి 60 ఏళ్లుగా జీవనాధారంగా ఉన్న స్థలంపై అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలి” అని కోరారు. అధికారుల జోక్యం కోసం ఎదురుచూపులు: మడిగ స్థలానికి సంబంధించిన పాత రికార్డులు, మున్సిపల్ రికార్డులు, ఇతర ఆధారాలను పరిశీలించి, స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆక్రమణ జరిగినట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, నిరుపేద కుటుంబానికి జీవనోపాధి కల్పించేలా అధికారులు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

# టైర్లతో ఆయిల్ తయారు చేసే కంపెనీపై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆకస్మిక తనిఖీ

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రంగపూర్ గ్రామ సమీపంలోని టైర్లతో ఆయిల్ తయారు చేసే కంపెనీపై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆకస్మికగా తనిఖీ చేశారు. కంపెనీలో భారీగా నిల్వ ఉన్న టైర్లను, అక్కడ పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని పరిశీలించినారు.కనీస భద్రతా జాగ్రత్తలు లేకుండా కార్మికులు పనిచేస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.కంపెనీ నిర్వహణకు అనుమతులు ఉన్నాయా? లేదా? అనే పూర్తి సమాచారాన్ని రెండు, మూడు రోజుల్లో అందించాలని అధికారులను ఆదేశించారు. సరైన అనుమతులు లేకుండా కంపెనీ నిర్వహిస్తున్నట్లు తేలితే కంపెనీని మూసివేసేందుకు చర్యలు చేపడతామని బీర్ల అయిలయ్య స్పష్టంచేశారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే.కంపెనీ వల్ల ప్రజలకు ఇబ్బందులు, కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయా అనే అంశంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు.నిబంధనలు, అనుమతులు ఉల్లంఘించినట్లు తేలితే ఎలాంటి ఆలస్యం లేకుండా కంపెనీపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.ప్రజల ఆరోగ్యం, భద్రతకు ముప్పు కలిగించే పరిశ్రమల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. రామలింగంపల్లి గ్రామంలో బొల్లంపల్లి వెంకట్ రెడ్డి నూతవ వేడుక కన్వెన్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లా రవి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత రాజేశ్వర్ కు ఘన సన్మానం

**శుభాకాంక్షలు తెలిపిన విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య**



**ఆలేరు ఆర్సీ,ఆగస్టు 14/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని జలాల్పురం గ్రామ లైన్మెన్ గా పనిచేస్తున్న బొట్ల రాజేశ్వర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు 2026 సంవత్సర మునకు ఇటీవల జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 19వ జాతీయ కాన్ఫరెన్స్ సదస్సులో భాగంగా జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొట్ల రాజేశ్వర్ ఒక ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మరియు ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కొరకు హక్కుల సాధనలో భాగంగా ముందుండి అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంలో ఈ అవార్డు రావడం చాలా సంతోషమని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం టీజీఎస్పీడీసీఎల్ ఏఈ సాయి దీప్ మరియు యావపూర్ సర్పంచ్ తారా.రాజు నాయక్ అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు మరియు ఉద్యోగస్తులందరూ పాల్గొన్నారు.

# రాయిపల్లిలో ప్రజల సమస్యలపై కాంగ్రెస్ నాయకుల మార్నింగ్ వాక్ కార్యక్రమం

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు రాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

## జిల్లాలో మొత్తం 2,403 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 14**

జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో ప్రస్తుతం మొత్తం 2,403 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఇందులో మార్క్‌ఫెడ్ వద్ద 1,855 మెట్రిక్ టన్నులు, రిటైలర్ల వద్ద 548 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. 07.08.2026 నుంచి రైతులు ఖీూా యాప్ ద్వారా యూరియాను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఖీూా యాప్‌లో అందుబాటులో ఉన్న యూరియా పరిమాణానికి అనుగుణంగా రైతులు బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉందన్నారు. ప్రతిరోజూ యూరియా స్టాక్‌ను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. రిటైలర్ కేంద్రాల వద్ద ఉన్న వాలంటీర్లు, రైతు వేదికల వద్ద పనిచేస్తున్న ాజులాలు రైతులకు ఖీూా యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే విధానంపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఖీూా యాప్ వినియోగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు బుకింగ్ చేసుకోవడంలో సహాయం అందించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా అవసరమైన మేరకు యూరియాను బుకింగ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# కటి అంచు పెరగని మేక మరక కడుపులో చనిపోయిన పిల్ల

## సిజేరియన్ ఆపరేషన్ తో మేకకి పునఃప్రాణం



**కోదాడ, ఆగస్టు 14 (మీడియా టుడే)-:** అనంతగిరి పరిధిలోనే వాయల సింగారం గ్రామానికి చెందిన మేకల కాపరి నిండు సూడి మేక మరక నెలలు నిండి ఈత సమయంలో ఈనలేక పిల్ల చనిపోవడంతో శుక్రవారం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తరలించారు. మేకను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మేక మరకకు పుట్టుకతోనే కటి అంచు ( పెల్విక్ బ్రిమ్) అనగా పిల్ల బైటకు వచ్చే ముఖ్య ద్వారం ఎముకల మధ్య సందు పూర్తి స్థాయిలో ఎదగక పోవడం తో పిల్ల బైటకు రాలేక తల ముడుచుకు పోయి చనిపోయినట్లు గుర్తించారు. సిజేరియన్ ఆపరేషన్ ద్వారా మాత్రమే చనిపోయిన పిల్లను బైటకు తీయగలమని లేనియెడల గర్భవాతం తో మేక చనిపోయే ప్రమాదం ఉందని అత్యవసర శస్త్ర చికిత్స నిర్వహించి చనిపోయిన పిల్లను బైటకు తొలగించి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. శస్త్ర చికిత్సలో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ. చంద్రకళ సాగర్ పాల్గొన్నారు.

# ములుగు నియోజకవర్గంలోని 108 గ్రామాలు, ఆవాసాల్లో మిషన్ భగీరథ పనులకు ప్రభుత్వం ఆమోదం

## తాగునీటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.20.96 కోట్ల మంజూరు

**ములుగు జిల్లా ఆగస్టు14(మీడియా టుడే)**

ములుగు జిల్లా, మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడెం, గంగారం మండలాలతో కలిపి 108 గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు మిషన్ భగీరథ పథకం కింద రూ.20 కోట్ల 96 లక్షల 49 వేలతో చేపట్టనున్న పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జీవో నెం.428ను విడుదల చేసింది. గ్రామాల్లో అదనపు, ప్రత్యామ్నాయ తాగునీటి సౌకర్యాల కల్పనలో భాగంగా ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, పైప్‌లైన్లు, బోర్‌వెల్లు తదితర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. పనులు ప్రారంభించే ముందు భూగర్భ జలాల లభ్యతపై సమగ్ర సర్వే నిర్వహించాలని, సాంకేతిక ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది. అలాగే గ్రామ పంచాయతీలతో సమన్వయం చేసుకుంటూ పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించింది.

మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. ఈ పనులు పూర్తయిన అనంతరం ములుగు నియోజకవర్గంలోని గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

# 15 రోజులుగా విద్యుత్ సమస్య పట్టించుకోని అధికారులు



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలోని ఏడు ఎనిమిది వార్డులలో గత 15 రోజులుగా విద్యుత్ సమస్య నెలకొన్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సమస్య పరిష్కరించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసిన స్పందించడం లేదని అంటున్నారు ఈ విషయంపై గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని దృష్టికి తీసుకెళ్లిన వాళ్లు కూడా ఎలాంటి స్పందనలేదని వారి ఆరోపిస్తున్నారు గ్రామంలోని విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండడంతో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు దెబ్బతిన్న తీగల స్థానంలో న్యాయత లేని వైర్లను ఏర్పాటు చేయడంతో సమస్య మరింత తీవ్రంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై హుస్నాబాద్ రూరల్ ఏఈని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ అందుబాటులోకి రాలేదు. ఏది ఏమైనా ప్రజలు ఇబ్బందులు కలిగిస్తున్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనియెడల సబ్ స్టేషన్ ముట్టడించి ఆందోళన చేపడతామని 7 8 వార్డుల కాలనీవాసులు హెచ్చరించారు

# స్వాతంత్ర్య వేడుకలకు పటిష్ట భద్రత

## మెదక్‌లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృత తనిఖీలు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 14**




స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో మెదక్ జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు శు క్రవారం మెదక్ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మెదక్ బస్టాండ్, రైల్వే స్టేషన్, సినిమా థియేటర్లు, కలెక్టరేట్, కోర్టు ప్రాంగణంతో పాటు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, పరిసరాలను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్‌ల సహాయంతో అనుమానాస్పద ప్రదేశాలను పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్సై విట్టల్, హెడ్ కానిస్టేబుళ్లు ఫస్సియొద్దీన్, రవీందర్, కానిస్టేబుళ్లు నర్సింలు, దుర్గ ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

# రెపరెపలాడిన 200 మీటర్ల మువ్వన్నెల జెండా

## యువతలో దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందించడమే లక్ష్యం : దుగ్గి బ్రహ్మతేజ.




**మణుగూరు,ఆగస్టు14(మీడియా టుడే):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో 200 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. భారతీయ సేవా సమితి సభ్యుడు దుగ్గి బ్రహ్మతేజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ మణుగూరు అశోక్‌నగర్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ మీదుగా సురక్ష బస్టాండ్ వరకు కొనసాగింది. భారీ జాతీయ పతాకాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, పుర ప్రముఖులు, దేశభక్తులు, వివిధ సంఘాల నాయకులు ఉత్సాహంగా ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండా రెపరెపలాడుతుండగా మణుగూరు పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా భారతీయ సేవా సమితి సభ్యుడు దుగ్గి బ్రహ్మతేజ మాట్లాడుతూ యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, దేశంపై ప్రేమను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువత చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా యువత క్రమశిక్షణతో ముందుకు సాగాలని, దేశ రక్షణ, దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువతలో చైతన్యం తీసుకురావడంతో పాటు దేశభక్తి భావాలను మరింత బలోపేతం చేసేందుకు 200 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, దేశభక్తులు, వివిధ సంఘాల నాయకులకు దుగ్గి బ్రహ్మతేజ కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో యువత, ప్రజలు పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సిద్దూర్ ఆలయంలో చోరీ.. గోపురం, గంటలు అపహరణ

## - క్లూస్ టీమ్‌తో ఆధారాల సేకరణ

## - కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసిన ఎస్సై సుప్రియ.

**భైంసా ఆగస్టు 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి :** సిద్దూర్ గ్రామంలోని ఆలయంలో చోరీ ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో కలకలం రేగింది. ఆలయంలోని గోపురానికి సంబంధించిన వస్తువులతో పాటు గంటలు అపహరణకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఆలయంలో చోరీ జరిగిన విషయం స్థానికుల ద్వారా సమాచారం అందడంతో భైంసా గ్రామీణ ఎస్సై సుప్రియ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్సై సుప్రియ.. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించేందుకు చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించి సంఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించారు. దుండగులు ఆలయంలోకి ఏ విధంగా ప్రవేశించారు, చోరీకి ఉపయోగించిన మార్గం ఏమిటనే కోణంలో ఎస్సై సుప్రియ దర్యాప్తు చేస్తున్నారు. ఆలయ గ్రామ పెద్ద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై సుప్రియ.. ఆలయ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సమీప ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఆరా తీస్తున్నారు. గతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన వ్యక్తుల వివరాలను కూడా పరిశీలిస్తున్నారు. చోరీకి పాల్పడిన వ్యక్తులను వీలైనంత త్వరగా గుర్తించి పట్టుకునేందుకు ఎస్సై సుప్రియ దర్యాప్తును ముమ్మరం చేశారు. ఘటనకు సంబంధించిన ప్రతి ఆధారాన్ని సేకరిస్తూ కేసును వివిధ కోణాల్లో పరిశీలిస్తున్నారు. ఆలయ భద్రతపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో చోరీ ఘటనతో గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఆలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద రాత్రి వేళల్లో భద్రతను మరింత పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే ఎస్సై సుప్రియకు సమాచారం అందించాలని సూచించారు. నిందితులను గుర్తించి పట్టుకునే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై సుప్రియ తెలిపారు. నిందితులు పట్టుబడిన అనంతరం చోరీకి సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే



అవకాశం ఉందన్నారు.

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ --నీటి వనరులను పరిరక్షిస్తూ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి.**

**-జిల్లాలోని అత్యుత్తమ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు.**

**-ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి.**

**కలకోట పెద్ద చెరువు, మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధి పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూజిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా జి o1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్--రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం జి o1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి



కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చిన్నారులకు అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ చేయూత

## - 63 మంది పిల్లలకు అన్నప్రసాద వితరణ



**పినపాక,ఆగస్టు14(మీడియా టుడే):** అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పినపాక మండలం బోటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని విప్పల గుంపు, చింతలపాడు ఆదివాసీ గ్రామాల్లో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలకు చెందిన సుమారు 63 మంది ఆదివాసీ చిన్నారులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, మారుమూల ఆదివాసీ గ్రామాల్లోని చిన్నారులకు అండగా నిలవడం, వారి సంక్షేమానికి తోడ్పాటు అందించడం లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అవసరమైన వర్గాలకు తమ వంతు సహాయం అందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖండ యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు కట్ల నరేష్, కే. నాగేశ్వరరావు, ఆకుల వెంకటేష్, సైదా బాబు నాయుడు, చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, గణేష్, బోటిగూడెం మాజీ సర్పంచ్ సుధాకర్, ఈశ్వరయ్య, విప్పల గుంపు గ్రామ పెద్దలు నరసయ్య, మడకం రమేష్, చింతలపాడు గ్రామ పెద్దలు మడవి జోగయ్య, నూప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిఆధ్వర్యంలోఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**మీడియా టుడే ఎర్రుపాలెం:**
భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఎర్రుపాలెం మండల కేంద్రంలోని రింగ్ సెంటర్లో మండల అధ్యక్షులు అనుమోలు సురేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు విద్యార్థులతో కలసి జాతీయ జెండాలను చేబుని ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. స్వాతంత్రం అందరి త్యాగ ,కృషి ఫలితమే సిద్ధిచ్చిందని అందరూ సమైక్య భావం కలిగి ఉండాలని జాతీయతను గౌరవించాలని సూచించారు.స్వాతంత్ర దినోత్సవ నాడు ప్రతి ఒక్క ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనుమలు సురేష్,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతక్కి నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు, జిల్లా కిషన్ మోర్చా నాయకులు పుప్పాల చంద్రమౌళి ,జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు దేవరకొండ కోటేశ్వరావు, మండల ప్రధాన కార్యదర్శి కత్తి రవి, ఉపాధ్యక్షులు కలసాని రాంబాబు, జంగా నర్సిరెడ్డి,కలసాని రాంబాబు, మిర్యాల వెంకటేశ్వరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపుతో హర్ ఘర్ తిరంగా



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 14**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా భారత్ సురక్ష సమితి కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేశారు. భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసి దేశభక్తిని చాటారు.ఈ సందర్భంగా చిట్ల గంగాధర్, ఎ.సీ.ఎస్ .రాజు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపు దేశ ప్రజల్లో జాతీయ భావన, ఐక్యతను మరింత బలోపేతం చేస్తోందన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గౌరవిస్తూ దేశం పట్ల తన బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు.త్రివర్ణ పతాకం భారతదేశ స్వాతంత్ర్య పోరాటం, అమరవీరుల త్యాగాలు, దేశ ప్రజల ఐక్యతకు ప్రతీక అని అన్నారు. యువత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి నాయకులు, కౌన్సిలర్ అరవ లక్ష్మి, జిల్లా ప్రధానకర్యదర్శి అక్కినపెల్లి కాశీ నదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పొచ్చామల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, నారెందులా శ్రీనివాస్, వేముల దేవరజాం, గొల్లపల్లి సత్యనారాయణ, కృష్ణ, గడసు భుమన్న, చిలుక రాజన్న, బొందుకురీ శ్రీనివాస్, కొత్తకొండ బలన్నా, సిరిపురం గంగారాం, బషెట్టి దుబ్బరజం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో అలరించిన స్వాగతోత్సవ వేడుకలు

**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 14**



రామకృష్ణ విద్యాసంస్థల ఆధ్వర్యంలోని శ్రీ ఎన్.ఎస్.వి జూనియర్ కళాశాల విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ప్రతి విద్యార్థి జీవితంలో కీలక దశ అని అన్నారు. ఇంటర్లో మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం మార్కులపైనే కాకుండా, నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై కూడా దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఇతర కళా ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్రీ ఎన్.ఎస్.వి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, కళాశాల అధ్యాపక, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలేరులో హల్ద్వానీ ఘటనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ భారీ పాదయాత్ర సత్యాగ్రహం

**కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు14/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మహాత్మా గాంధీ మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ ల విగ్రహాల వరకు భారీ పాదయాత్ర మరియు సత్యాగ్రహం కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య.ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీ ఘటనకు వ్యతిరేకంగా మరియు కాంగ్రెస్ అధ్యక్షులకు సంఘీభావంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని శ్రేణుల నాయకులు పాల్గొన్నారు.

# భార్య భర్తల హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన సూర్యాపేట జిల్లా పోలీస్



**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 14.**
సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు. ఇద్దరు నిందితుల అరెస్ట్. ూ1..వీస షరీఫ్ 23 సంవత్సరాలు కానిస్టేబుల్, మోతే పోలీస్ స్టేషన్.. నివాసం సూర్యాపేట టౌన్.ూ2..జిల్లేపల్లి సుందర్ మోతే గ్రామం.జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు దర్యాప్తు, అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్. సూర్యాపేట్ జిల్లా పరిధిలోని, మోతే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భార్య భర్తల జంట హత్యల కేసుకు సంబంధించి నేరానికి పాల్పడ్డ వారిని 24 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేశాం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ తెలిపారు. మోతే మండల కేంద్రం జాతీయ రహదారి పక్కన మృతిదేహాలను పాక్షికంగా పూడ్చిపెట్టారు అని గురువారం ఉదయం స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సీఐ రామ కృష్ణ రెడ్డి, స్థానిక ఎస్ఐ లచ్చి రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని స్థానిక గ్రామ అధికారితో కలిసి మృతి దేహాలను వెలికి తీసి గుర్తించడం జరిగినది. ఎస్పీ నరసింహ సంఘటన స్థలానికి చేసుకుని పరిశీలించారు. డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, జ× రామకృష్ణా రెడ్డి, జజూ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అందుబాటులో ఉన్న సీసీటీవీ కెమెరాలు పరిశీలించగా రెండవ నిందితుడైన జిల్లేపల్లి సుందర్ మృతిచెందిన బూబాను తీసుకెళుతూ అనామస్పదంగా కనిపించాడు. దీని ఆధారంగా దర్యాప్తు చేస్తున్న మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు ప్రత్యేక బృందం ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద మొదటి నిందితుడు షరీఫ్ ను, రెండవ నిందితుడు సుందర్ అను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగినది. విచారించగా నేరాన్ని అంగీకరించారు. మోతే గ్రామానికి చెందిన సుందర్, పోలీసు స్టేషన్ కు వచ్చే పంచాయతీలు చేస్తూ మొదటి నిందితుడు షరీఫ్ కు పరిచయం అయ్యాడు, సుందర్ ద్వారా హత్యకు గురైన నాగులు, బూబా భార్యాభర్తలు షరీఫ్ కు పరిచయం అయ్యారు. ఈ పరిచయం సాన్నిహిత్యం ఏర్పడినది. భూబా, నాగులు దంపతులకు షెరీఫ్ 3 లక్షల రూపాయలు ఇచ్చాడు, ఈ డబ్బులు అడిగే క్రమంలో భూబా, నాగులు దంపతులు షరీఫ్ ను బెదిరించగా వీరి అడ్డు తప్పించుకోవాలని పథకం పన్ని రెండవ నిందితుడు సుందర్ సహాయం తో హత్య చేసి పాతి పెట్టాడు. మోతే గ్రామ శివారు, జాతీయ రహదారి 365 దీదీ ఫ్లై ఓవర్ కు సుమారు 200 మీటర్ ల దూరంలో వ్యవసాయ భూమిలో కాళ్ళు కనిపించేలా పాక్షికంగా పాతిపెట్టిన మృతిదేహాలను గుర్తు అవి మోతే మండలం బిక్యతండా కు చెందిన హలవత్ నాగులు అతని భార్య హలవత్ బూబా, వయస్సు: 41 సం,,లు, గుర్తించాము. మృతులు ఇద్దరూ భార్య భర్తలు, వ్యవసాయం మీద ఆధారపడి జీవించే కుటుంభం. వారు వారి స్వగ్రామం బిక్య తండా, మోతే మండలం నుండి వలస వచ్చి ప్రస్తుతం మోతే గ్రామము లో వ్యవసాయ భూమి కౌలు తీసుకొని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. వారికి పెళ్లిళ్లు అయినాయి. మోతే గ్రామానికి చెందిన జిల్లేపల్లి సుందర్ అను వ్యక్తి కి స్టేషన్ కానిస్టేబుల్ అయిన ఎండి శరీఫ్ కు అతని తో పరిచయం ఏర్పడింది. బూబా -- నాగులు లు మోతే లోనే నివాసం ఉండటం తో వాళ్ళ బిడ్డ, భార్య భర్త ల పంచాయితిలో పోలీస్ స్టేషన్ కు రావటంతో షరీఫ్ కు , బూబా ఙ నాగుల లకు పరిచయం అయింది, సాన్నిహిత్యం ఏర్పడినది. అల్లుడు డబ్బుల కోసం ఇబ్బంది పెడుతున్నాడని డబ్బులు సమకూర్చాలని బూబా- నాగులు ల అబ్యర్ధన మేరకు షరీఫ్ సుమారు 3 లక్షల రూ,,లు బూబా నాగులు లకు ఇవ్వటం జరిగింది. తిరిగి ఇచ్చే క్రమములో బూబా నాగులు లు డబ్బులు ఇవ్వకుండా, తిరిగి షరీఫ్ ను ఎట్రాసిటీ కేసులు పెడతాము అని బెదిరిస్తూ ఉండటం తో ఎలాగైనా వారి ఇద్దరినీ చంపేయాలని షరీఫ్ నిర్ణయించుకున్నాడు. వారికి గొర్రెల లోన్ గూర్చి చెప్పి లోన్ కొరకు వారికి కొన్ని గొర్రెలు ఉన్నట్లు నమ్మించాలని, చెకింగ్ కోసం వచ్చినపుడు గొర్రెలు చూపించాలని వాటి కోసం గొర్రెలు ఉన్న వారి ని బ్రతిలాడి, గొర్రెలు శేడ్డులో కాకుండా గ్రామ శివారులో ఉండి వాటికి నీటి వసతి, గొర్రెల ఎరువు వేయటానికి ఒక గుంత ఉండాలని వారిని నమ్మించి తాను అనుకున్న ప్లాన్ ను సుందర్ కు చెప్పగా తాను సరే అనటం తో ఇద్దరు కలిసి తేదీ: 11.08.2026 రోజు రాత్రి మోతే లో కలిసి ఒక పథకం ప్రకారం, ముందుగా షరీఫ్, సుందర్ లు తన మోటార్ సైకిల్ పై నాగులు ను బైక్ మీద ఎక్కించుకొని మోతే గ్రామ శివారు జాతీయ రహదారి 365 ఫ్లై ఓవర్ కు సుమారు 200 మీటర్ ల దూరంలో కమ్మ శ్రీనివాస్ కు చెందిన భూమి వద్ద కు తీసుకెళ్లి నాగులు తో గుంత తీయించే క్రమములో వెనక నుండి గుద బండ తో బలంగా తల పై మోదటం తో అదే గుంత లో నాగులు పడిపోగా అతను చనిపోయాడు అని నిర్ధారించుకొని షరీఫ్ సుందర్ లు శవాన్ని పూడ్చి అక్కడి నుండి వెళ్ళిపోయి, కొంత సేపటి తర్వాత బూబా ను ఫోటో దిగాలని చెప్పి అదే బైక్ పై అదే ప్రదేశానికి నమ్మించి తీసుకెళ్లి ఆమెను కూడా హతమార్చి గుంత తీసి, పాతి పెట్టె క్రమములో మహిళా ఒంటి పై ఉన్న ఆభరణ లు కూడా తీసుకెళ్ళారు. నిందితుల గుర్తింపు మరియు అరెస్ట్: దర్యాప్తు లో భాగంగా సీసీటీవీ కెమెరాలు పరిశీలించగా, సాంకేతిక ఆధారాలు (వవష్ట్రఅఋఖ్రీ జుజఱవవఅవ), సీసీటీవీ ఫుటేజ్ (జజుం ఖీశీశ్శ్రవ) మరియు స్థానికుల సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించి సూర్యాపేట కొత్తగా బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసినారు. దర్యాప్తు లో పారధర్శకత కోసం కేసు ను సూర్యాపేట్ డిఎస్పి, శ్రీ ప్రసన్న కుమార్ కి అప్పగించగా ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఎండి షరీఫ్ (పోలీస్ కానిస్టేబుల్, మోతే పి.యస్ ) మరియు జిల్లేపల్లి సుందర్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన గుద బండ, నేరస్తుడు ఏ-1 యొక్క బైక్ , రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా నేరాన్ని అంగీకరించడం జరిగింది. వారిని రిమాండ్కు తరలించటం జరుగుతుంది. ఈ కేసులో బాగా పని చేసిన కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, అధికారి సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, స్థానిక ఎస్సై లచ్చిరెడ్డి, సిసిఎస్ ఎస్ఐలు సాయిరాం, హరికృష్ణ, ఏెం సిబ్బంది బాగా పనిచేశారు అందరికీ రివార్డ్స్ అందించి అభినందించడం జరిగింది.

# గీతం 'సెలెస్టియా 2026'తో ఫ్రెషర్స్‌కు స్వాగతం

### స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో స్నేహభావంతో నిండిన ఉత్సాహభరితమైన వేడుక

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 14 :**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'సెలెస్టియా 2026' ఫ్రెషర్స్ పార్టీని ఆగస్టు 14న నిర్వహించింది. సంగీతం, నృత్యం, వినోదం, స్నేహభావంతో నిండిన ఉత్సాహభరితమైన వేడుకతో 2026-27 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఈ వేడుకతో స్వాగతం పలికింది. ఈ కార్యక్రమం ఫ్రెషర్స్ కు తమ సీనియర్లు, సహచరులతో కలిసి మాట్లాడటానికి, కొత్త స్నేహాలను పెంచుకోవడానికి, గీతం కమ్యూనిటీలో భాగం కావడానికి ఒక ఉత్సాహభరతిమైన వేదికను అందించింది. ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, ఆసక్తికరమైన ఆటలు, సంగీతం, అనేక సరదా కార్యకలాపాలతో ప్రాంగణం కళకళలాడుతూ, పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ గ్లామరస్ ర్యాంప్ వాక్. ఇక్కడ ఫ్రెషర్స్ తమ ఆత్మవిశ్వాసం, హుందాతనం, వ్యక్తిత్వం, శైలిని ప్రదర్శించారు. వారి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ఉత్తేజకరమైన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గీతం నాయకుల చేతుల మీదుగా మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్లకు సత్కారం చేయడంతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ నాయకత్వం మాట్లాడుతూ, కొత్త విద్యార్థుల కోసం ఆసక్తికరమైన, స్వాగత పూర్వకమైన వేదికను ఏర్పాటు చేసినందుకు విద్యార్థి నిర్వాహకుల కృషిని అభినం దించారు. 'సెలెస్టియా 2026' ఫ్రెషర్లకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించ డమే కాకుండా, వారిలో జట్టు స్ఫూర్తిని, స్నేహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, గీతం సమాజం పట్ల బలమైన అనుబంధ భావాన్ని పెంపొందించిందని వారు పేర్కొన్నారు. గీతంలో తమ విద్యా ప్రయాణానికి ఒక చిరస్మరణీయమైన ఆరంభాన్ని అందించినందుకు ఫ్రెషర్లు తమ సీనియర్లకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో ఈ వేడుకలు ఆనందంగా ముగిశాయి.



# విప్లవ యోధుడు రాయల చంద్రశేఖర్ ఆగస్టు 16న స్మారక పుస్తకావిష్కరణ సభ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



విప్లవ యోధుడు ఆదర్శ కమ్యూనిస్టు రాయల చంద్రశేఖర్ పుస్తకావిష్కరణ సభ ఆగస్టు 16న ఉదయం 10 గంటలు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు చంద్రశేఖర్ జీవిత సహచరి రాయల విమల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..విప్లవం అంటే విందు భోజనం కాదు. విప్లవ ప్రేమ అంటే విహారాలు, విరహాలు, సరదాలు కాదు. ముళ్లూ, రాళ్లూ, అవాంతరాలూ ఉంటాయని తెలిసినా, ప్రాణాన్ని కాపాడుకోవడానికి కాదు---ప్రాణాన్ని అర్పించడానికి సిద్ధపడి, నూనూగు మీసాల నవయవ్వనంలోనే అడవుల్లోకి దూకిన యువకుడు రాయల చంద్రశేఖర్.అమ్మ అమాయకంగా పెట్టిన 'చంద్రశేఖర్' అనే పేరును, ఆజాద్ చంద్రశేఖర్ స్ఫూర్తితో తన జీవితానికే అర్థంగా మార్చుకున్న విప్లవ యోధుడు ఆయన. రాయల గోపాలకృష్ణయ్య--రాంబాయమ్మల ముద్దుల కొడుకు. అప్పయ్య, సుభాష్ చంద్రబోస్, నాగేశ్వరరావుల సోదరుడు. పోరాటాన్ని వారసత్వంగా స్వీకరించి, యాభై ఏళ్ల పాటు విప్లవోద్యమంలో అవిశ్రాంతంగా నడిచిన మనిషి.ప్రేమించి పెళ్లాడిన జీవిత సహచరి విమలతో పాటు, కొడుకు పావెల్, కోడలు కీర్తి, మనవలు అపూర్వకృష్ణ, ఆజాద్‌కృష్ణలను కూడా తన విశ్వాసాల బాటలో నడిపించిన ఆదర్శనీయుడు. తన కుటుంబాన్నే సమాజ మార్పు ప్రయాణంలో భాగస్వాములను చేసిన విప్లవ ప్రేమికుడు.ఇంత సుదీర్ఘ పోరాటం తర్వాత, అలసి సొలసి ఒక "భగ్న విప్లవ ప్రేమికుడిగా" ఆయన నిష్క్రమణ ఒక వ్యక్తి విషాదం మాత్రమే కాదు--- విప్లవోద్యమాలకు ఒక హెచ్చరిక.ఆయన మరణం ఒక మానని గాయం.ఆయన జీవితం ఒక అనుభవాల భాండాగారం.ఆయన నిష్క్రమణ ఒక ప్రశ్న.మనిషి కోసం సమాజాన్ని మార్చాలనుకునే మనం---మనిషిని కోల్పోకుండా ఉండేందుకు మనలో ఏమి మార్చుకోవాలి?చంద్రశేఖర్ జీవితాన్ని స్మరించడం మాత్రమే ఆయనకు నివాళి కాదు. ఆయన అనుభవాల నుంచి నేర్చుకుని, మానవీయ విలువలతో సమాజ మార్పు కోసం పోరాడటమే ఆయనకు నిజమైన నివాళి.ఈ నేపథ్యంలో విప్లవ యోధుడు రాయల చంద్రశేఖర్ స్మారకంగా పుస్తకావిష్కరణ సభను ఆయన జీవిత సహచరి రాయల విమల, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 16వ తేదీన ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నారు.ఈ సభకు ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ సందర్భంగా పలు విప్లవ, వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని రాయల చంద్రశేఖర్ జీవితం, ఆయన సుదీర్ఘ విప్లవ ప్రస్థానం, అనుభవాలు, ఉద్యమ జీవితంలోని మానవీయ కోణాలపై ప్రసంగిస్తారు.కావున ప్రజలు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు, మిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## 40 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 14:**






గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 40 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ మహోత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గత 12 సంవత్సరాలుగా గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ సెక్రటరీ జాయ్ మూర్రే తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 40 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని జాయ్ మూర్రే తెలిపారు.

## 100 మీటర్ల జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా యాత్ర

**మీడియా టుడే నిజామాబాద్ ఆగస్టు 14:**



భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేశ ఐక్యతను చాటుతూ 100 మీటర్ల భారీ జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. యువత, ప్రజలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ రక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు. దేశ గౌరవ ప్రతిష్టలను పెంచేలా ప్రతి ఒక్కరూ ఐక్యంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవాలని కోరారు. ఆగస్టు 15న ప్రతి భారతీయుడు గర్వంగా తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, కొలిపాక బాలరాజు, గొడుగు ధర్మపురి, గుంత గంగాధర్, పవన్ కుమార్, అరవింద్, దేవకాటే శివరాజ్, గౌతమ్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ ఆగస్టు 14 మీడియా టుడే-:**
మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు కోదాడ పట్టణ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థుల సమక్షంలో ఘనంగా, ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్‌లోని విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులతో మమేకమై వారితో ఆప్యాయంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.జన్మదిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ విద్యార్థులతో కలిసి అల్పాహారం సేవించారు. సాధారణంగా నిర్వహించే జన్మదిన వేడుకలకు భిన్నంగా, విద్యార్థులతో కలిసి సమయం గడుపుతూ వారి మధ్యే తన జన్మదినాన్ని జరుపుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, తన జన్మదిన వేడుకలను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థుల మధ్య గడిపిన ప్రతి క్షణం తనకు ప్రత్యేకమైన అనుభూతిని కలిగించిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ సంతోషాలను ఇతరులతో పంచుకున్నప్పుడే ఆ ఆనందానికి మరింత విలువ పెరుగుతుందని పేర్కొన్నారు.తాను కూడా ఈ నియోజకవర్గ పరిధిలోనీ చిలుకూరు గ్రామంలో బిసి వెల్ఫేర్ హాస్టల్లో ఉండి చదువుకొని ఉన్నత స్థానాలకు వచ్చిన సంగతి విద్యార్థులకు గుర్తుచేశారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్యసించాలని సూచించారు. చదువుతో పాటు మంచి నడవడి, మానవతా విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని అన్నారు.వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు, అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.

## భూ సేకరణను అడ్డుకుంటాం

### బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 14):**



నాగర్ కర్నూల్ జిల్లా డిండి ప్రాజెక్టు కోసం మంతటి గ్రామంలో భూ సేకరణ చేస్తే అడ్డుకొని తీరుతామని బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం మంతటి గ్రామంలో పంట పొలాలను పరిశీలించిన నాగం శశిధర్ రెడ్డి.డంపింగ్ యార్డ్ కోసం సుమారు 125 ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని రైతుల ఆవేదన. వ్యక్తం చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ తమ వ్యవసాయ భూములను ఇచ్చేది లేదని రైతుల స్పష్టీకరణ చేశారు.రెండు పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న రైతుల భూములను డంపింగ్ యార్డ్ కోసం తీసుకోవడం దారుణమని అన్నారు.డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు ఎస్ఎల్‌బీసీతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని నాగం శశిధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.రైతుల భూములను తీసుకుని వారి నోట్లో మట్టి కొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.రైతుల సమస్యపై జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారని నాగం శశిధర్ రెడ్డి ప్రశ్నించారు.రైతుల భూముల జోలికి వస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

## ఏఐ యుగానికి అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలి

### సీఎంఆర్‌సీఈటీలో ఘనంగా ప్రథమ సంవత్సరం ఓరియంటేషన్ కార్యక్రమం




**హైదరాబాద్ ఆగస్టు 13 ( మీడియా టుడే ):**
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మల్లారెడ్డి సూచించారు. సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సి ఎం ఆర్ సి ఈ టి లో ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం గురువారం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.కళాశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులకు విద్యా విధానం, క్యాంపస్ వాతావరణం, క్రమశిక్షణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, వివిధ విద్యా సహపాఠ్య అవకాశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవాలని సూచించారు. పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని, సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన, క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావడం, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కళాశాలలో అందుబాటులో ఉన్న ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్లబ్బులు, శిక్షణా కార్యక్రమాలు, ఇతర అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీమ్‌వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం భవిష్యత్తు కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కళాశాల నియమ నిబంధనలు, విద్యార్థుల బాధ్యతలను వివరించారు. క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన, బాధ్యతాయుతమైన వైఖరి, మంచి హాజరు శాతం విద్యార్థుల విద్యా ప్రగతిలో కీలకమని అన్నారు. కళాశాల మార్గదర్శకాలను పాటిస్తూ, సానుకూలమైన విద్యా వాతావరణాన్ని నిర్మించడంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని సూచించారు.ప్రథమ సంవత్సరం హెచ్‌ఓడీ చంద్రశేఖర్, పరీక్షల విధానం, డ్రెస్ కోడ్, అకడమిక్ క్రెడిట్స్, విద్యా ప్రమాణాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు వివరించారు. మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు తమ అకడమిక్ ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరీక్షల విధానం మరియు క్రెడిట్ సిస్టమ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిర్ణయించిన డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

**సాంకేతికతతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం.**
సీఎంఆర్‌సీఈటీలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా విద్యార్థులకు పరిచయం చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ ఎన్ ఎస్ ఎస్, ఎన్‌సీసీ, వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, టీమ్‌వర్క్, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత వంటి గుణాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా, క్లబ్ కార్యకలాపాలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఓరియంటేషన్:**
ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ద్వారా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సీఎంఆర్‌సీఈటీలోని విద్యా విధానం, కళాశాల నియమ నిబంధనలు, అకడమిక్ బాధ్యతలు, క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలపై సమగ్ర అవగాహన ఏర్పడింది. ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీ మరియు అధ్యాపకులు అందించిన మార్గదర్శకాలు విద్యార్థులకు తమ ఇంజినీరింగ్ విద్యా ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేందుకు ప్రేరణగా నిలిచాయి.ఏఐ ఆధారిత భవిష్యత్తు ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది.

## ప్రాథమిక పాఠశాల ప్రీ - ప్రైమరీ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

### యూనిఫామ్ లను పంపిణీ చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి సిద్ధగోని వెంకటరమణ, రేఖా దంపతులు

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 14**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రాథమిక పాఠశాలలో చిన్న నాడు విద్యనభ్యసించిన వలిగొండ ప్రాథమిక పాఠశాలను మరువకుండా, అక్కడి విద్యార్థుల సంక్షేమానికి తన వంతు సహాయం అందిస్తూ సిద్దగోని వెంకటరమణ రేఖ దంపతులు ఆదర్శంగా నిలిచారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు సిద్దగోని వెంకటరమణ తన సొంత నిధులతో యూనిఫామ్‌లనుఅందజేశారు. చిన్ననాడు విద్యాభ్యాసానికి పునాది వేసిన పాఠశాలకు తన వంతుగా బాధ్యతగా పాఠశాల విద్యార్థులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్నారులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, పాఠశాల పట్ల ఆసక్తి కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు యూనిఫామ్‌లు అందించిన సిద్దగోని వెంకటరమణను పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తిరిగి సేవ చేయడం అభినందనీయమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్,




గ్రంథాలయ చైర్మన్ ఆదిమూలం సోమేశ్, వార్డు సభ్యులు కొడే కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరులో ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 14 :**
పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి 37వ జయంతి వేడుకలను జిఎంఆర్, జివిఆర్ అభిమానులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. జయంతి సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి పైగా యువకులు రక్తదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. బ్లాక్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. అనంతరం అభిమానులు, సన్నిహితులు, యువసేన సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ఎదుగుతున్న క్రమంలో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న ఆసక్తి, స్నేహశీలత, సేవా భావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా వీఓ బిల్డింగ్ ప్రారంభం

### - కామోల్, ముహగాం గ్రామాల్లో ఘనంగా ప్రారంభోత్సవం

**భైంసా ఆగస్టు 14 మీడియా టుడే**
భైంసా మండలంలోని కామోల్, ముహగాం గ్రామాల్లో మహిళా వీఓ బిల్డింగ్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘాలకు అవసరమైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో నిర్మించిన వీఓ బిల్డింగ్‌లను ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్ పాల్గొన్నారు.కార్యక్రమానికి నిర్మల్ జిల్లా డీఆర్డీఏ అధికారి విజయలక్ష్మి, కామోల్, ముహగాం గ్రామాల సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామస్తులు హాజరయ్యారు. నూతనంగా నిర్మించిన మహిళా వీఓ బిల్డింగ్‌లను ప్రారంభించిన అనంతరం భవనంలోని వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు సంఘాలుగా ఏర్పడి ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు కుటుంబాల సంక్షేమానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు వీఓ బిల్డింగ్‌లు ఉపయోగపడతాయని తెలిపారు.భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరి కలను నెరవేర్చే ప్రజా ప్రభుత్వమని అన్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.వీఓ బిల్డింగ్ అందుబాటులోకి రావడంతో మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇతర కార్యకలాపాలను ఒకే చోట నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళలు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకొని తమ సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు కోరారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ద్వారానే గ్రామాల సమగ్ర



అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కామోల్, ముహగాం గ్రామాల్లో మహిళా వీఓ బిల్డింగ్‌లు ప్రారంభం కావడంతో మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు ప్రత్యేకంగా భవనం అందుబాటులోకి రావడం వల్ల సమావేశాలు, సంఘ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. వీఓ బిల్డింగ్‌ల ఏర్పాటుకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు మహిళా సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు



**నిర్మల్ పట్టణం: (మీడియా టుడే) ఆగస్టు 14**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్.. పోలీస్ పరేడ్, అతిథుల సీటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, విద్యుత్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

## నిజామాబాద్‌కు చేరుకున్న రాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర



**నిజామాబాదు ఆగష్టు 14 (మీడియా టుడే ప్రతినిధి):**
రాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర అధ్యక్షులు దొరాయ్ వేలు ఆధ్వర్యంలో శ్రీపెరంబదూర్ నుండి ఢిల్లీ వరకు కొనసాగే 35 వ రాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర ఈ రోజు నిజామాబాద్ కు చేరుకున్న సందర్భంగా డిసిసి ఇంచార్జ్ కౌడపు శరత్ కుమార్,డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ కాంగ్రెస్ భవన్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ రాజీవ్ జ్యోతి యాత్ర దేశంలో శాంతిని పెంపొందించే విధంగా 35 సంవత్సరాల క్రితం మొదలు పెట్టి ముందుకు వెళ్తుంది అని, ఆగస్టు 9 వ తేదీన క్విట్ ఇండియ మూవ్మెంట్ రోజు ప్రారంభమైన యాత్ర క్విట్ టెర్రరిస్ట్ నినాదంతో ముందుకు వెళ్తుందని, 20 ఆగస్టు రోజున డిల్లీ చేరుకుని అక్కడ ముగుస్తుంది అన్నారు.రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి భక్తవస్తలం, ఏఐసీసీ కొ ఆర్డినేటర్ గన్ రాజ్,జిల్లా యూత్ అధ్యక్షులు విపుల్ గౌడ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్,మాజీ కార్పొరేటర్ కుద్దుస్,బంటు బలరామ్,మహిళ కాంగ్రెస్ నాయకులు పోల ఉష,అపర్ణ, ఆకుల మహేందర్,జాఫర్, రాజ్ గగన్, సుమీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు

## పిట్లం జెడ్పీహెచ్ఎస్‌లో ప్రతిభా పురస్కారాలు



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లంఆగస్టు14**
గ్రూనూ పిట్లం 1996 బ్యాచ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026 పదో తరగతి పరీక్షల్లో పిట్లం బాలుర ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. క్యాష్ ప్రైజ్, మెమెంటోలతో విద్యార్థులను సత్కరించారు.మొదటి స్థానంలో నిలిచిన పవర్ పవితకు రూ.5,000, రెండో స్థానంలో నిలిచిన భారతి బాయికి రూ.4,000, మూడో స్థానంలో నిలిచిన బి. పూర్ణ వైష్ణవికి రూ.3,000 నగదు బహుమతులు అందించారు.కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన వీజూా దేవీసింగ్ మాట్లాడుతూ, పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రూప్‌సింగ్, 1996 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మనోహర్ (చీ=×), వేణుగోపాల్, పవన్‌కుమార్, సుశీల, కమల, రాజు, తులసీరామ్, సవాయి సింగ్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులకు వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్య

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 14 :**



గురువారం రోజున రాత్రి అందాద 10 గంటలకు ఆరేపల్లి గ్రామానికి చెందిన మరిజ సంకీర్తన వయసు 27 సంవత్సరాలు అను వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఫిర్యాదుదారుడు మరిజ యాదన్ రావు తెలిపిన వివరాల ప్రకారం తన కూతురు బెజ్జంకి గ్రామానికి చెందిన సోమని రమేష్ అను వ్యక్తిని ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నది రమేష్ కరీంనగర్ లో ఆటో నడుపుతూ ఉండేవాడు, మృతురాలిని భర్త రమేష్ అత్త లచ్చవ్వ మామ నరసయ్య, మరదులు శివ మరియు ప్రవీణ్ లు తన కూతురు సంకీర్తనను వరకట్నం తీసుకురమ్మని శారీరకంగా , మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# అడెల్లి అమ్మవారి హుండీ ఆదాయం రూ. 58, 41 లక్షలు



**మీడియా టుడే ఆగస్టు 14?సారంగాపూర్**
మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి ఆలయంలో నాలుగు నెలల కాలానికి సంబంధించిన హుండీ లెక్కింపు ప్రక్రియను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో అధికారులు నిర్వహించారు. ?గత నాలుగు నెలలుగా వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలు, మొక్కుబడుల రూపంలో వచ్చిన హుండీల ద్వారా భారీగా ఆదాయం సమకూరింది.?ఆదాయం వివరాలు:?మొత్తం నగదు: రూ.58,41,141లక్షలు ?మిశ్రమ బంగారం: 18 తులాలు ?మిశ్రమ వెండి: 3.5 కిలోలు ?కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కింపు:?దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో, సీసీ కెమెరాల నిఘా మరియు పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ హుండీలను తెరిచి లెక్కించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో, కే. భూమయ్య పరిశీలకులు బి. సుదర్శన్,సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మదాయ శాఖ, ఆదిలాబాద్ ఏ. రాజేష్, ప్రజాప్రతినిధులు, అడెల్లి సర్పంచ్ డి.సాయన్న సారంగాపూర్ మార్కెట్ చేర్మెన్ అబ్దుల్ హది, అడెల్లి ఆలయ మాజీ చేర్మెన్ ఉట్ల రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాధవరావు, మాజీ మండల ఉపాధ్యక్షులు విలాస్ రావు, సిబ్బంది మరియు సేవకులు అడెల్లి, సారంగాపూర్, కౌట్ల, స్వర్ణ,జౌలి గ్రామస్తులు పాల్గొన్నారు.?భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించిన అనంతరం ఆ మొత్తాన్ని బ్యాంకులోని ఆలయ ఖాతాలో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# టీఆర్ఎస్ పాంచజన్య సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ

### పార్టీ ఆవిర్భావం తర్వాత జిల్లాకు తొలిసారిగా కవిత




**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 14.:**
ఈనెల 31వ తేదీన నిజామాబాద్ లో పాంచజన్య సంకల్ప సభ పోస్టర్లను శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు టీఆర్ఎస్ పార్టీ చీఫ్,మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఈ సభకు రానున్నారని వెల్లడించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే ఈ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీ తీసుకున్న 5 లక్ష్యాలను కవిత వివరిస్తారన్నారు . పార్టీ సిద్ధాంతాలను పల్లె పల్లెకు చేరువ చేయాలని కవిత ఈ సభ ద్వారా పిలుపునివ్వనున్నారని పేర్కొన్నారు.పాంచజన్య సభ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం నిజామాబాద్ లోని టిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. బహిరంగ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని శ్రేణులకు రాష్ట్ర నాయకులు సూచించారు.పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు రానున్న కవితకు పెద్ద ఎత్తున సభ విజయవంతం చేసి ఘన స్వాగతం పలకాలని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి అలీం తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే సభతో ప్రధాన పార్టీలకు వెన్నులో వణుకు పుట్టాలని కోరుట్ల నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్చార్జి డాక్టర్.రఘు పేర్కొన్నారు. నిజామాబాద్ లో జరిగే పాంచజన్య సభకు డాక్టర్.రఘు ను ఇన్చార్జిగా ఇప్పటికే ప్రకటించారన్నారు.ప్రతి పల్లె నుండి భారీ ఎత్తున శ్రేణులు కదలాలని టీఆర్ఎస్ నాయకులు రంగునవీన్ ఆచారి పిలుపునిచ్చారు. కవితక్క రాష్ట్రంలో అందరికి ఆడబిడ్డ అయితే నిజామాబాద్ జిల్లాకు కోడలు అని ఈ జిల్లా బిడ్డను ఆదరించి అక్కున చేర్చుకోవాలని జిల్లా ప్రజలను ఆయన కోరారు. శ్రేణులు ఆ దిశగా నడుంబిగించి అన్ని వర్గాల ప్రజలను కదిలించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున సభను ఈనెల 31కు మార్చినట్లు తెలిపారు.ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి నవీన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సమస్యల మీద ఇప్పటికే పార్టీ నుండి ఉద్యమాలు నిర్వహించినందున ఆ వర్గాలను కూడా సమీకరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సన్నాహక సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ఎం.ఎ అలీమ్,కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డా.రఘు, మహిళా నాయకురాలు విజయ లక్ష్మి,టీఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని ప్రత్యేక దువా చేసిన ముస్లిం సోదరులు



సూర్యాపేట / హుజుర్ నగర్ మీడియాటుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 14.
ఉస్మానియా మసీదులో ముస్లింల మత పెద్ద ముఫ్తీ మొహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఆధ్వర్యంలో వర్షాల కోసం ప్రత్యేక దువ చేసినారు ఈ సందర్భంగా ప్రార్థిస్తూ..అల్లా దయతో ఈ సీజన్లో బాగా తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణా--గోదావరి పరివాహక ప్రాంతాల్లో మంచి వర్షాలు కురవాలని మన జలాశయాలు నిండాలని అందుకే తెలంగాణతో పాటు కృష్ణా, గోదావరి ఎగువ పరివాహక ప్రాంతాల్లో కూడా విస్తారంగా వర్షాలు కురిసి, నదులు పరవళ్ళు తొక్కి,ప్రాజెక్టులు నిండాలని, రైతులు ఆనందంగా పంటలు సాగు చేసుకోవాలని ప్రార్థించాము,అల్లా అనుగ్రహంతో తెలంగాణ అంతటా సమృద్ధిగా వర్షాలు కురవాలి, మన నదులు పరవళ్లు తొక్కాలి, జలాశయాలు నిండాలి. పంటలు బాగ పండాలి. రైతుల జీవితాల్లో ఆనందం, సుభిక్షం వెల్లివిరియాలి అని వేడుకుంటూ, ప్రజలందరూ త్రాగు, సాగునీటికి ఎలాంటి కొరవ లేకుండా భగవంతుని దయతో మంచి వర్షాలు కురిసి ప్రజలు, రైతులు,రైతు కూలీలు సుఖ సంతోషాలతో ఉండాలని, వ్యాపారా రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా ప్రత్యేక దువ, ప్రార్ధన చేసి అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి.అజీజ్ పాషా, ఎస్.కె మన్సూర్ అలీ, జావిద్ భాయ్, సయ్యద్ అశ్రాఫ్ అలీ,మిల్లురహీం భాయ్, ఖాజీ ఖయ్యూమ్ భాయ్, ఎండి లతీఫ్ భాయ్, ఎస్కే ఖాదర్ సాబ్, ఎండి, ఫర్వేజ్ ఎండ్. సోయల్, ఎస్ కే భాష, రఫీ, నాగుల్, అబ్బాసాలి, జానీ మియా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన మందులు సరైన ధరలకు అందించాలి

### మెడ్ ప్లస్ మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో శాసనసభ్యులు గండ సత్యనారాయణరావు

**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే ఆగస్టు 14**
గణపురం మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ వారి ఎస్వి మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి మెడికల్ స్టోర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందుబాటు ధరల్లో లభించేలా మెడికల్ షాప్ల సేవలందించడం ఎంతో అవసరమన్నారు. వ్యాపార రంగం కేవలం లాభాలకే పరిమితం కాకుండా సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా వైద్య రంగానికి అనుబంధంగా పనిచేసే మెడికల్ షాపులు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన మందులు వైద్య అవసరాలకు సంబంధించిన వస్తువులు సరసమైన ధరలకు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.సేవా దృక్పథంతో వ్యాపారాన్ని ప్రారంభిస్తున్న ఎస్వి ఫార్మసీ యాజమాన్యం లక్కం సృజన విజేందర్ ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ వారి వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కటుకూరి రాధికా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు ,బస్వారాజుపల్లి సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, కో ఆప్షన్ సభ్యులు చోటమియా లక్ష్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ విజయ అశోక్ రెడ్డి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, గణపురం ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ,కొత్త వెంకన్న ఆవుల దేవేందర్,లక్కం రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంద్యాల వెంకటేష్ ముదిరాజ్, ఎండి రజాక్, సమీర్, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు గ్రామ పెద్దలు వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సీఎంఆర్ హైస్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక

### విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి . సౌజన్య




**హైదరాబాద్, ఆగస్టు 14 (మీడియా టుడే):**
గాజులరామారం సీఎంఆర్ హైస్కూల్‌లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు ఈ సందర్భంగా అధికారికంగా బాధ్యతలు అప్పగించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్. సౌజన్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తనను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. ఉదయ క్రాంతి, వైస్ ప్రిన్సిపాల్ పి. మోహనరావు నూతన విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు ధరింపజేసి, వివిధ బాధ్యతలను అప్పగించారు. అనంతరం వారు విధి నిర్వహణ ప్రమాణ స్వీకారం చేశారు. పాఠశాల నియమాలను పాటిస్తూ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, బాధ్యతాయుత ప్రవర్తన, సమిష్టి కృషి వంటి విలువలను అలవర్చుకోవాలని పాఠశాల యాజమాన్యం సూచించింది. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించింది. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఇన్వెస్టిచర్ వేడుక విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తిని నింపింది.

# పిట్లంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే జన్మదిన వేడుకలు



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 14**
పట్టణంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే జన్మదిన వేడుకలను అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంత్ షిండే చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హనుమంత్ షిండే ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేశారని, ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం ముందుండేవారని అన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొని మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదానికి పొంచి ఉన్న విద్యుత్ తీగలు

## ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా?



**నారాయణఖేడ్:** మండల పరిధిలోని అబ్బెంద గ్రామంలో వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. మనిషికి అందే ఎత్తులోనే తీగలు వేలాడుతుండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు, పశువులు ఈ మార్గంలో వెళ్లేందుకు భయాందోళనకు గురవుతున్నారు. పొలాలకు వెళ్లే ప్రధాన దారిలోనే విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ తీగలు తగిలి పశువులకు ప్రమాదం జరగడం, మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి అబ్బెంద గ్రామంలోని వ్యవసాయ మార్గంలో వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి, రైతులు, పశువుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## యాచారంలో ఘనంగా

# "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ




**యాచారం,ఆగస్టు14(మీడియా టుడే)**
:భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు యాచారం మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని బీజేపీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరిపెల్లి అంజయ్య హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. దేశభక్తిని పెంపొందించడంతో పాటు యువతలో జాతీయ భావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా సహకోశాధికారి తాండ్ర రవీందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు నాగని యాదయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు అంబోజి జగదీష్, మొండి గౌరెల్లి సర్పంచ్ కొలను రమాదేవి మల్లారెడ్డి, చింతుల్ల సర్పంచ్ అంబోజి రమేష్, తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్, బీజేపీ యువ మోర్చా అధికార ప్రతినిధి వనవాడ రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు పల్లపు నరేష్, కడారి జంగయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు ఆర్సీ,ఆగస్టు 14/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన పరశురాములు సోదరుడి కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం సత్తయ్య సతీమణి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మరియు తాల్లపల్లి నరసింహ కుమార్తె అపర్ణ ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. వీరివెంటా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపాలి

## ముదిగొండ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల ప్రిన్సిపల్ డాక్టర్ తేజావత్ రాములు.




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మహత్తరమైన భారత స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని నేటి తరం విద్యార్థుల్లో నింపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురు కులం ముదిగొండ ప్రిన్సిపల్ డాక్టర్ టి రాములు అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని గురుకులంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సాంస్కృతిక ,క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్ట్ టీచర్ హారి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రతిబింబిస్తూ 80 మంది స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను అద్భుతంగా చిత్రించడం వారి నైపుణ్యానికి నిదర్శనం అని ప్రిన్సిపల్ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భారత స్వాతంత్ర స్ఫూర్తిని నింపేలా, వారిలో దేశభక్తిని పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, డిబేట్ ,క్విజ్ వంటి సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి ఉత్సాహాన్ని నింపడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలు అంశాల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. వీరందరికీ శనివారం జరిగే భారత స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. నేటి విద్యార్థుల్లో జాతీయత పట్ల, స్వాతంత్ర సమరయోధుల పట్ల ,స్వేచ్ఛ, సమానత్వం పట్ల సరైన అవగాహన, స్ఫూర్తిదాయక కథనాలను చెప్పడం ద్వారా వారిలో దేశభక్తితో పాటు ఆసక్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐనాల సైదులు, సీనియర్ అధ్యాపకులు కొక్కిరేణి సత్యం, లింగాల నరేష్ ,ఉపాధ్యాయులు రావిరాల బుచ్చయ్య, సామ్సన్, కృష్ణమూర్తి, బాలకృష్ణ, నాగేశ్వరరావు, రేణుక ,సుధాకర్, అనిల్, మహేష్ తదితరులు పలు కమిటీ నిర్వాహకులుగా ఉన్నారు

### ఉత్సాహంగా సాగిన క్రీడా పోటీలు

80 స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా కృష్ణాపురంలో గల ముదిగొండ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో గత మూడు రోజుల నుండి క్రీడా పోటీలు ఫిజికల్ డైరెక్టర్ సతీష్, వ్యాయామ ఉపాధ్యాయులు మౌలాలి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. గురుకుల ఆవరణ లో ఆహ్లాదంగా కేరింతలతో ఉత్సాహంగా పలు క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం జరిగే జెండా పండగ సందర్భంగా బహుమతులు ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు .కార్యక్రమంలో నాగేంద్రం ,రాధిక, సంజీవ్ రావు ,బొక్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో సమాజ సేవకులు

## పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత ఇన్స్పెక్టర్ బత్తిని వెంకటేష్

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 14**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పాఠశాలలో పాఠశాల అభివృద్ధిలో సమాజ సేవకులు అనే కార్యక్రమం లో భాగంగా సంప్రదించిన వెంటనే స్పందించి పాఠశాల అభివృద్ధిలో తన వంతు సాయంగా విద్యార్థులు చక్కని ఆకర్షణీయమైన దుస్తులతో పాఠశాలకి విచ్చేసి మంచి విద్యా బుద్దులు నేర్చుకోవాలనే సదుద్దేశం తో శుక్రవారం రోజు వలిగొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట శ్రీనివాస అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం లో పాఠశాల విద్యార్థుల కి చక్కని ఏక రూప దుస్తులని ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత ఇన్స్పెక్టర్ బత్తిని వెంకటేష్ తన ఉదార స్వభావం తో అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల కి చక్కని ఏక రూప దుస్తులని అందించిన బత్తిని వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహాయం చేయాలనే ఆలోచన గల మంచి మనసున్న మీకు అంతా మంచే జరగాలని కోరుకున్నారు. బత్తిని వెంకటేష్ తరపున వారి సోదరులు బత్తిని బాల్ శెట్టి విచ్చేసి మాట్లాడుతూ మన ఊరి పాఠశాల అభివృద్ధి కి మేము ఎల్లవేళలా తోడుంటామని తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా చక్కగా చదువుకోండి మీకు అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చుతామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, మణిమాల, ప్రశాంతి, ఉషారాణి,



నాయకులు కాసుల వెంకన్న, కీర్తి రమేష్, పిట్టల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

## - కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్



**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు**
: కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న 'గీతన్నల చైతన్య యాత్ర'ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ పిలుపునిచ్చారు. అమరుల జ్ఞాపకార్థం శనివారం కరీంనగర్ నుంచి చిగురుమామిడి మీదుగా సర్వేపేట వరకు ఈ బస్సు యాత్ర సాగనుందని ఆయన వెల్లడించారు. ఈ యాత్ర మార్గమధ్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో బహుజన వీరుడు, బహుజన రాజ్య స్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించనున్నట్లు తెలిపారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని తాళ్లపల్లి తిరుపతి గౌడ్ డిమాండ్ చేశారు. ప్రతి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి (టి సి ఎస్ ) ఐదు ఎకరాల భూమిని కేటాయించి, తాటి, ఈత వనాలను విరివిగా పెంచి సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి మరణించిన లేదా శాశ్వత వికలాంగులైన గీత కార్మికుల కుటుంబాలకు చెల్లించే ఎక్స్‌గ్రేషియాను పది లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. అలాగే ప్రమాద రహితంగా కల్లు గీసేందుకు వీలుగా కార్మికులకు ఆధునిక మోటారు పరికరాలను అందించాలని, అర్హులైన ప్రతి గీత కార్మికుడికి వయోపరిమితితో సంబంధం లేకుండా పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై సాగుతున్న ఈ చైతన్య యాత్రకు జిల్లాలోని గీత కార్మికులు, గౌడ బంధువులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# సుందరగిరి వెంకన్న ఆలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ

## ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ

**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 14**
చిగురుమామిడి మండలంలో ని సుందరగిరి గ్రామంలో కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని కరీంనగర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు ఆమెకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ సుప్రియ మాట్లాడుతూ సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఆలయ కళ్యాణ మండపం నిర్మాణంతో పాటు, కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణం గురించి అలాగే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టే ఇతర అభివృద్ధి పనులకు సహకరిస్తానని పేర్కొన్నారు ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, దేవస్థాన అభివృద్ధికి



సంబంధించిన అంశాలను సహాయ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

## వలిగొండ పట్టణ కేంద్రంలో వాహనాల తనిఖీలో భాగంగా

# 10 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసిన ఎస్ఐ. ఏ. శ్రీకాంత్ రెడ్డి



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 14**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో వలిగొండ పట్టణం కేంద్రంలో వాహనాల తనిఖీలలో భాగంగా 10 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అలాగే హెల్మెట్ ఇన్సూరెన్స్ లేని వాహనాల యజమానులకు జరిమానా విధించి ట్రాఫిక్ ప్రమాణాలను అందరు విధిగా పాటించాలని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ ప్రమాణాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని స్థానిక ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠా గుట్టురట్టు జిల్లా ఎస్పీ

## సునిత రెడ్డి, ఐపీఎస్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 14**

18 బైకుల చోరీ కేసును ఛేదించిన పెబ్బేరు పోలీసులు నలుగురు అరెస్ట్ జల్సాల కోసం బైక్ చోరీలను వృత్తిగా మార్చుకున్న అన్నదమ్ములు పాత బైకులు, తాళాలు సరిగా లేని వాహనాలే టార్గెట్ -- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వరుస చోరీలు హత్య, దొంగతనాలు, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పీడీ యాక్ట్ నిందితుడి నేర చరిత్ర రూ.12.50 లక్షల విలువైన 18 బైకుల చోరీ కేసు ఛేదనజల్సాల కోసం బైక్ దొంగతనాలను వృత్తిగా మార్చుకొని, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుసగా బైకులు చోరీ చేస్తూ వాటిని రాష్ట్రం దాటించి విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠాను పెబ్బేరు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి చోరీకి సంబంధించిన కీలక వివరాలను పోలీసులు రాబట్టారు.లివనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునీతా రెడ్డి, ఐపీఎస్., శుక్రవారం సాయంత్రం పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.పెబ్బేరు చెలిమిల్ల గ్రామానికి చెందిన కుర్వ శ్రీరాములు తన బైక్ చోరీకి గురైనట్లు పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో రంగాపూర్ గ్రామ శివారులోని గుర్రంగడ్డ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులను గమనించిన నిందితుడు అమీర్ హంజా పఠాన్ బైక్‌ను అక్కడే వదిలి పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో లోతుగా విచారించారు. దీంతో తన సోదరుడు పఠాన్ నబీఖాన్‌తో కలిసి బైకులు చోరీ చేస్తున్నట్లు నేరాన్ని అంగీకరించాడు.

నిందితులు ప్రధానంగా పాత బైకులు, తాళం సెట్‌లు పాడైపోయిన వాహనాలు, సైడ్ లాక్ వేయకుండా పార్కింగ్ చేసిన బైకులు, తాళాలు పెట్టి నిర్లక్ష్యంగా వదిలేసిన వాహనాలను టార్గెట్ చేసేవారు. గత రెండు నెలల్లో తెలంగాణలో 8, ఆంధ్రప్రదేశ్‌లో 10, మొత్తం 18 బైకులను చోరీ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. చోరీ చేసిన బైకులను ఆత్మకూరుకు తరలించి విక్రయించేందుకు లింగాపురం గ్రామానికి చెందిన రమేష్, వెంకటరమణలతో ఒప్పందం చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. బైకులను తాము చోరీ చేసి తీసుకువస్తామని, వాటిని విక్రయిస్తే ఒక్కో బైక్‌కు కమిషన్ ఇస్తామని నిందితులు వారితో డీల్ కుదుర్చుకున్నట్లు తేలింది.పెబ్బేరు, కొత్తకోట, గద్వాల, మానోపాడు, శాంతినగర్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్, దోర్నాల, పాణ్యం, ఎర్రగొండపాలెం, మార్కాపురం తదితర ప్రాంతాల్లో బైకులను చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది.చోరీ చేసిన 18 బైకుల మొత్తం విలువ సుమారు రూ.12.50 లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు.నిందితుల నేర చరిత్రపై ఎస్పీ వెల్లడి ప్రధాన నిందితుడు అమీర్ హంజా పఠాన్‌పై గతంలో ఒక కేసు ఉండగా, అతని సోదరుడు పఠాన్ నబీఖాన్‌పై హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, దొంగతనం, పీడీ యాక్ట్ తదితర తీవ్రమైన కేసులు కలిపి 14 కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. నబీఖాన్ ఇప్పటికే 13 సార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లు వెల్లడించారు.నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ వాహనాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. బైక్‌ను పార్కింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా హ్యాండిల్ లాక్, సైడ్ లాక్ వేసి, సాధ్యమైనంత వరకు సురక్షిత ప్రదేశంలో పార్కింగ్ చేయాలి. తాళాలు పెట్టి వాహనాలను నిర్లక్ష్యంగా వదిలివేయడం వల్ల దొంగలకు అవకాశం కలుగుతుంది. పాత బైకులు, తాళాలు సరిగా పనిచేయని వాహనాలు కూడా దొంగల టార్గెట్‌గా మారే అవకాశం ఉంది. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వారిపై వనపర్తి జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. అంతర్ రాష్ట్ర స్థాయిలో నేరాలకు పాల్పడుతున్నా నిందితులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం." అని ఎస్పీ స్పష్టం చేశారు.కేసును ఛేదించడంలో సమర్థవంతంగా పనిచేసిన వనపర్తి డీఎస్పీ గిరిబాబు, కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్లను ఎస్పీ అభినందించారుఅదేవిధంగా నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుళ్లు నరసింహ, విజయ్, రైటర్ ఆంజనేయులులను నగదు బహుమతితో అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ, రాంబాబు, పెబ్బేరు ఎస్సై, వెంకటేష్ గౌడ్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారమే లక్ష్యంగా పునఃసర్వేమెదక్ జిల్లా మీడియా టుడే, ఆగస్టు 14, ప్రజలకు విశ్వసనీయమైన, ఖచ్చితమైన సర్వే సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా జిల్లాలో పునఃసర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో సర్వే మరియు భూ రికార్డుల శాఖ అధికారుల సమక్షంలో, పునఃసర్వే పనులు చేపట్టేందుకు నిర్దేశిత అర్హత, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 20 మంది అర్హులైన అభ్యర్థులకు లైసెన్సులను కలెక్టర్ లాంఛనంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డులను నవీకరించడం, మెరుగుపరచడం, ఖచ్చితమైన భూ సరిహద్దులను నిర్ధారించడం, భూ యజమానులు, ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారాన్ని అందించడం పునఃసర్వే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.లైసెన్స్ పొందిన సర్వేయర్లు సర్వే మరియు భూ రికార్డుల శాఖ నిర్దేశించిన సాంకేతిక విధానాలు, నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పునఃసర్వే కార్యకలాపాలను నిర్వహించడంలో సహకరించాలని సూచించారు. సర్వేయర్లు తమ విధులను నిష్పక్షపాతంగా, కచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు రెవెన్యూ, సర్వే శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, సంబంధిత ల్యాండ్ సర్వే సిబ్బంది, లైసెన్స్‌డ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలే నిజమైన హీరోలు

### రక్తదానంతో అమూల్యమైన ప్రాణాలకు భరోసా

### యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి - డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 14 వినోద్ మీడియా టుడే**

ఆపద సమయంలో రక్తం అందించి ప్రాణాలను కాపాడే రక్తదాతలే నిజమైన హీరోలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని, ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానంపై అవగాహన పెంచుకుని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదని, అవసరమైన సమయంలో రక్తదాతలు అందించే రక్తమే ప్రాణాలను నిలబెడుతుందని తెలిపారు. అందువల్ల రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు."మీరు ఇచ్చే రక్తం.. మరొకరి జీవితానికి వెలుగు" అని పేర్కొంటూ యువత పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని కోరారు. ఫ్రైడే--డ్రై డేలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ రక్తదాన శిబిరం అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సఫాయి బస్తీలో ఆకస్మికంగా పర్యటించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న ఫ్రైడే--డ్రై డే కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బస్తీలోని నీటి నిల్వలు, పరిసరాల పరిశుభ్రత, దోమల వృద్ధికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని కేవలం కార్యక్రమంగా కాకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, ఆరోగ్య సిబ్బంది నిరంతరం బస్తీల్లో పర్యటించాలని సూచించారు. గర్భిణులపై ప్రత్యేక దృష్టి గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎంహెచ్ఓ సూచించారు. సాధారణ కాన్పులను పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఈడీడీ (జుణణ) ప్రకారం గర్భిణులను ముందుగానే గుర్తించి ఆసుపత్రుల్లో ప్రసవం జరిగేలా ప్రోత్సహించాలని తెలిపారు.హైరిస్క్ గర్భిణులను నిరంతరం పర్యవేక్షిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతిరోజూ ఫాలోఅప్ నిర్వహించాలని ఆదేశించారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స



అందించాలని తెలిపారు. బీపీ, మధుమేహంతో బాధపడుతున్న వారికి ప్రతినెలా క్రమం తప్పకుండా మందులు అందేలా చర్యలు తీసుకోవాలని, చికిత్సలో ఎలాంటి అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని సూచించారు.ప్రజారోగ్యంపైనిరంతర పర్యవేక్షణవర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలే కీలకమని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది చురుగ్గా పనిచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారిశుద్ధ్యం, దోమల నియంత్రణ, గర్భిణుల ఆరోగ్యం, ఎన్‌సీడీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్, డాక్టర్ సీతారాం, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ సురేందర్, యూపీహెచ్‌సీ సఫాయి బస్తీ సిబ్బంది శ్రీనివాస్, జగదీష్, శారద, విజయలక్ష్మి, సంగీత, సుమంత్, పావని, ఇతర ఆరోగ్య సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

# ఘనంగా న్యాయవాదుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు14(మీడియా టుడే):**

80వ స్వాతంత్ర్య దినోత్సవం, వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బార్ అసోసియేషన్ ఇబ్రహీంపట్నం, న్యాయవాది పరిషత్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు.కోర్టు ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీలో న్యాయవాదులు జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, న్యాయవాది పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేశం, ఉపాధ్యక్షులు ఆరిగే శ్రీనివాస్ కుమార్, ఆకుల భిక్షపతితో పాటు సీనియర్ న్యాయవాదులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఘనంగా అష్టావధాన కార్యక్రమం



**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 14 :**

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ లో శ్రీమాన్ కొండపాక రంగాచార్యుల నివాసం లో శుక్రవారం అష్టావధాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. అవధాని అష్టకాల విద్యాచరణ్ పృచ్ఛకులను, సాహిత్య ప్రియులను, సభికులను తనదైన శైలిలో రంజింపజేసారు. సభాధ్యక్షులుగా శ్రీమాన్ కొండపాక రంగాచార్యులు, సంచాలకులుగా శ్రీమాన్ శిరిసనగళ్ వేంకటరమణాచార్యులు వ్యవహరించారు.

పృచ్ఛకులుగా మదునూరి సూర్యనారాయణ శర్మ నిషిద్ధాక్షరి, భువనగిరి పురుషోత్తం అప్రస్తుతం, జ. నాగభూషణం సమస్య, వెంకటకృష్ణమాచార్యులుదత్తపది, మైత్రేయి ఆశువు, లావణ్య వర్ణన, రంగాచార్యులు అంత్యాక్షరి, పృచ్ఛకులుగా వ్యవహరించారు.ా

# మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమాన

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 14 :**




ఆర్మూర్ పట్టణం ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన ఏడు గురుని కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి పదివేల చొప్పున 70000/- రూపాయలు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ విధించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు పెంచిందని మరియు జైలుశిక్షలు కూడా పెంచిందని ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానుదారులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వాహనాలు నడుపుటకు ఇవ్వకూడదని తెలిపారు.

# పోరండ్ల రెడ్డి సంఘ భవనానికి పూర్వ వైభవం



**జగిత్యాల రూరల్- మీడియా టుడే - ఆగస్టు 14**

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలోని రెడ్డి సంఘ భవనం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ కొత్త శోభను సంతరించుకుంది ఆగస్టు 15ను పురస్కరించుకుని నేడు భవనాన్ని అత్యంత వేగంగా,సుందరంగా ముస్తాబు చేశారు.ప్రజల సౌకర్యార్థం భవనంలోకి వెళ్ళడానికి నూతనంగా మెట్లు నిర్మించడంతో పాటు,భవనంలో ట్యూబ్ లైట్లు,5 ఫ్యాన్లను ఏర్పాటు చేయించారు.నాగిరెడ్డి గంగారెడ్డి,బేతి మహిపాల్ రెడ్డి, వంగ మధుకర్ రెడ్డి,పడిగేలా రమేష్ రెడ్డి,లక్కడి రంజిత్ రెడ్డి,పాలడుగు మారుతీ రెడ్డిలు స్వయంగా దగ్గరుండి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయించారు.చాలా రోజుల తర్వాత సంఘ భవనం నూతన సౌకర్యాలతో శోభాయమానంగా మారడం పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ,భవనానికి మళ్లీ పూర్వ వైభవం వచ్చిందని కొనియాడారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 14**

శనివారం ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారని, ఇట్టి కార్యక్రమానికి శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొంటారని కాబట్టి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు సజావుగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమ వేడుకల వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు, సరిపడ మంచి నీరు, మీడియా, అధికారులకు కుర్చీలు తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2.00 గంటలకు ఐ.డి.ఓ.సి సమావేశ మందిరములో లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం ( 9) భద్రత ఏర్పాట్లతో రూపొందించిన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఆగస్టు 15న మధ్యాహ్నం 2.00 గంటలకు ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ముఖ్య అతిథి పట్నం మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో మధ్యాహ్నం 2.00 గంటలకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన వెంటనే వనపర్తి జిల్లాలో సైతం లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, పరిపాలన అధికారి భాను ప్రకాష్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీఎంఆర్ హైస్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి చ. సౌజన్య,




**హైదరాబాద్ ఆగస్టు 14 (మీడియా టుడే):**
గాజులరామారం సీఎంఆర్ హైస్కూల్‌లో విద్యార్థుల నాయకత్వ ప్రతిభను ప్రోత్సహించే ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు ఈ సందర్భంగా బాధ్యతలను అధికారికంగా అప్పగించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ చ. సౌజన్య, హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. ఉదయ, క్రాంతి, వైస్ ప్రిన్సిపాల్ పి. మోహనరావు,పాల్గొని నూతన విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు ధరింపజేసి, వివిధ బాధ్యతలను అప్పగించారు. అనంతరం వారు విధి నిర్వహణ ప్రమాణ స్వీకారం చేశారు. పాఠశాల నియమాలను పాటిస్తూ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, బాధ్యతాయుత ప్రవర్తన, సమిష్టి కృషి,వంటి విలువలను అలవర్చుకోవాలని పాఠశాల యాజమాన్యం సూచించింది. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించింది.ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తిని నింపింది.

# జిల్లెలగూడలో ఖర్గేకు మద్దతుగా భారీ ర్యాలీ




**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు**
14 : ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హల్ద్వానీలో చోటుచేసుకున్న ఘటనకు నిరసనగా, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గం జిల్లెలగూడ డివిజన్‌లో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హల్ద్వానీలో దళితులకు జరిగిన అవమానం తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. భవిష్యత్తులో ఏ భారతీయుడికీ ఇలాంటి అవమానకర పరిస్థితి ఎదురుకాకుండా ప్రతి ఒక్కరూ సామాజిక సమానత్వం, సోదరభావం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో బీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీ జంగారెడ్డి గారు, బడంగ్‌పేట్ మాజీ మేయర్ శ్రీమతి చిరిగింత పారిజాత గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకృష్ణ నాయక్ గారు, వైస్ చైర్మన్ శ్రీ మధుసూదన్ గారు, మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, సిద్దల దశరథ్, మీర్‌పేట్ మాజీ సర్పంచ్ పాండు గౌడ్, డీసీసీ సెక్రటరీ శ్రీ పి. శేఖర్ రెడ్డి గారు పాల్గొన్నారు.అలాగే ప్రశాంతి హిల్స్ డివిజన్ అధ్యక్షులు శ్రీ సురేందర్ రెడ్డి, మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీ చెల్లా బాల్ రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ అధ్యక్షులు శ్రీ సిద్దల శ్రీశైలం, డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు శ్రీ ధనరాజ్ గౌడ్, రామకృష్ణాపురం డివిజన్ అధ్యక్షులు శ్రీ పున్న గణేష్ నేత, బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీ బంగారి అశోక్, బాలాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీ నేరేడు శ్రీరాములు, కందుకూరు డివిజన్ అధ్యక్షులు శ్రీ రాణా ప్రతాప్ రెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి గంగమ్మ, మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధి సిద్దేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# హైదరాబాద్ పోలీస్ అధికారులకు రెండు సేవా పతకాలు

## సేవా పతక గ్రహీతలు డీసీపీ జే.నర్సయ్య మరియు సైబర్ క్రైమ్

## ఏసీపీ ఆర్‌జీ శివమారుతిలను సన్మానించిన సీపీ సజ్జనర్

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 14:**




స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ ప్రకటించిన ప్రతిష్ఠాత్మక సేవా పతకాలకు ఎంపికైన అధికారులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఘనంగా సత్కరించారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పతకానికి ఎంపికైన సికింద్రాబాద్ జోన్ అదనపు డీసీపీ జే.నర్సయ్య, విశిష్ట సేవా పతకం వరించిన సైబర్ క్రైమ్ ఏసీపీ ఆర్‌జీ శివమారుతిలను శుక్రవారం సీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అంకితభావం, అత్యుత్తమ నిబద్ధత ప్రదర్శించినందుకే అధికారులకు ఈ అత్యున్నత పురస్కారాలు దక్కాయని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో అదనపు డీసీపీ నర్సయ్య, సైబర్ నేరాల నియంత్రణ, సాంకేతిక దర్యాప్తులో ఏసీపీ శివమారుతి కనబరిచిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు.జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పతకాలు సాధించడం ద్వారా హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ కీర్తిప్రతిష్ఠలను మరింత పెంచారని, వీరి సేవలు ఇతర పోలీసు అధికారులకు, సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే అంకితభావంతో ప్రజాసేవలో కొనసాగుతూ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.అధికారుల విశేష సేవల నేపథ్యం(1) : అదనపు డీసీపీ జే.నర్సయ్య:1991లో ఎస్సైగా చేరి 35 ఏళ్లుగా సుదీర్ఘ సేవలందిస్తున్నారు. పలు కీలక కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. గతంలో ఈయన 'ఇండియన్ పోలీస్ మెడల్' (ఐపీఎం) సహా పలు పతకాలు అందుకున్నారు.(2): సైబర్ క్రైమ్ ఏసీపీ ఆర్‌జీ శివమారుతి:1995లో ఎస్సైగా చేరి 31 ఏళ్లుగా సేవలందిస్తున్నారు. రూ.127 కోట్ల పాన్-ఇండియా సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను 'ఆపరేషన్ ఆక్టోపస్' ద్వారా ఛేదించి గుర్తింపు పొందారు. దర్యాప్తులో ప్రతిభకు గాను 2022లో 'కేంద్ర హోంమంత్రి పతకం' సాధించారు.ఈ కార్యక్రమంలో అదనపు సీపీ యం.శ్రీనివాస్, ఐపిఎస్, జాయింట్ సీపీ (ఎస్‌బీ), నార్త్ రేంజ్ శాంతిభద్రతల జాయింట్ సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్, ఐపీఎస్, డీసీపీలు కిరణ్ ఖారే ఐపిఎస్ (చార్మినార్ జోన్), ఎస్. శ్రీనివాస ఐపిఎస్ (రాజేంద్రనగర్ జోన్), ఎమ్. చైతన్య కుమార్ ఐపిఎస్ (డీడీ), శ్రీమతి లావణ్య నాయక్ జాదవ్ (వుమెన్ సేఫ్టీ వింగ్), డి. రాజేష్ (శంషాబాద్ జోన్), జె. రాఘవేందర్ రెడ్డి (గోల్కొండ జోన్), ఎ. రమణా రెడ్డి (జూబ్లీహిల్స్) తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొని పతక గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారమే లక్ష్యంగా పునఃసర్వే



మెదక్ జిల్లా మీడియా టుడే, ఆగస్టు 14,

ప్రజలకు విశ్వసనీయమైన, ఖచ్చితమైన సర్వే సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా జిల్లాలో పునఃసర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో సర్వే మరియు భూ రికార్డుల శాఖ అధికారుల సమక్షంలో, పునఃసర్వే పనులు చేపట్టేందుకు నిర్దేశిత అర్హత, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 20 మంది అర్హులైన అభ్యర్థులకు లైసెన్సులను కలెక్టర్ లాంఛనంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డులను నవీకరించడం, మెరుగుపర చడం, ఖచ్చితమైన భూ సరిహద్దులను నిర్ధారిం చడం, భూ యజమానులు, ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారాన్ని అందించడం పునఃసర్వే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.లైసెన్స్ పొందిన సర్వేయర్లు సర్వే మరియు భూ రికార్డుల శాఖ నిర్దేశించిన సాంకేతిక విధానాలు, నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పునఃసర్వే కార్యకలాపాలను నిర్వహించడంలో సహకరించాలని సూచించారు. సర్వేయర్లు తమ విధులను నిష్పక్షపాతంగా, కచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహిం చడంతో పాటు రెవెన్యూ, సర్వే శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, సంబంధిత ల్యాండ్ సర్వే సిబ్బంది, లైసెన్స్‌డ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఐటీలో ఘనంగా 22వ ఓరియంటేషన్ డే

## ఏఐపై పట్టు సాధించాలి: మల్లారెడ్డి,



**హైదరాబాద్ ఆగస్టు 14 (మీడియా టుడే):**
కండ్లకోయలోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీఎంఆర్ఐటీ)లో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం 22వ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు.మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, సీఎంఆర్ఐటీలో చదివిన పలువురు విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కొత్త విద్యార్థులు నాలుగేళ్లలో మంచి ప్లేస్‌మెంట్స్ సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ ఏఐదేనని, విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పట్టు సాధించాలని సూచించారు.సీఎంఆర్ గ్రూప్ సెక్రటరీ డా. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు నెలకోసారి కళాశాలకు వచ్చి పిల్లల అటెండెన్స్, అకడమిక్ పనితీరును తెలుసుకోవాలని సూచించారు. సీఈఓ అభినవ్ రెడ్డి విద్యార్థులు వినూత్న ఆలోచనలతో స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని అన్నారు.అతిథులు ప్రతిష్య శర్మ, ప్రతుష్ మేత,ఇన్వెస్కో ఇండియా హెచ్‌ఆర్ హెడ్ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సీఎంఆర్ఐటీ డైరెక్టర్ డా. జంగారెడ్డి కష్టపడి పనిచేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, తల్లిదండ్రులు పిల్లలను సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలని అన్నారు.ఫ్రెష్‌మెన్ ఇంజినీరింగ్ హెచ్‌ఓడీ డా. రాధాకృష్ణ రెడ్డి విద్యార్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పైలాన్ ప్రత్యేక కథనం

**ములుగు నుంచి తొలి అడుగు.. కొత్త అధ్యాయానికి నాంది.**

**రాష్ట్ర గ్రామీణ రహదారుల అభివృద్ధికి ములుగు జిల్లా వేదిక.**

**రూ.16,007 కోట్ల భారీ ప్రణాళికకు 16న శ్రీకారం.**

**2,145 రహదారులు.. 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి.**

**పైలాన్ ఆవిష్కరించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**




**ములుగు జిల్లా ఆగస్టు14(మీడియా టుడే)**
రాష్ట్ర గ్రామీణ రవాణా రంగంలో సరికొత్త అధ్యాయానికి ములుగు జిల్లా వేదిక కానుంది. గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య మెరుగైన అనుసంధానం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న భారీ రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. సుమారు రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి గుర్తుగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తొలి దశలో 2,145 రహదారులను సుమారు 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి ప్రధాన రహదారులకు నిరంతర అనుసంధానం కల్పించేలా ఈ ప్రణాళికను రూపొందించారు.గ్రామీణ రవాణా వ్యవస్థను సమూలంగా మార్చడంతో పాటు పల్లెల నుంచి పట్టణ ప్రాంతాల వరకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే దూరదృష్టితో ప్రభుత్వం బృహత్తర కార్యాచరణకు రూపకల్పన చేసింది. ప్రతి గ్రామాన్ని మండల కేంద్రంతో రెండు వరుసల రహదారితో, మండల కేంద్రాన్ని జిల్లా కేంద్రంతో నాలుగు వరుసల రహదారితో, జిల్లా కేంద్రాన్ని రాష్ట్ర కేంద్రంతో ఆరు వరుసల రహదారితో అనుసంధానించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.పంచాయతీరాజ్ పరిధిలోని రహదారులను పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించారు. ప్రభుత్వం, బ్యాంకులు, నిర్మాణ సంస్థల భాగస్వామ్యంతో ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఈ భారీ రహదారి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కార్యరూపంలోకి తీసుకురానున్నారు. మెరుగైన రహదారులు గ్రామీణ ప్రజల జీవన విధానంలో ప్రత్యక్ష మార్పు తీసుకురానున్నాయి. రైతులు తమ పంటలను మార్కెట్లకు సులభంగా తరలించుకోవడం, విద్యార్థులు విద్యాసంస్థలకు సౌకర్యవంతంగా చేరుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు వేగంగా అందుకోవడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం వంటి అనేక ప్రయోజనాలు కలుగనున్నాయి.ముఖ్యంగా అటవీ, గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు వంటి జిల్లాలకు మెరుగైన రహదారి అనుసంధానం అభివృద్ధికి కీలకంగా మారనుంది. రహదారుల నిర్మాణాన్ని హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపట్టనున్నారు. నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం, నిర్మాణ సంస్థలు భాగస్వామ్యం కానుండగా, పనులు పూర్తయిన అనంతరం కూడా నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చేలా దీర్ఘకాలిక నిర్వహణ విధానాన్ని అమలు చేయనున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు సంబంధిత నిర్మాణ సంస్థలే రహదారుల నిర్వహణ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించారు. దీంతో రహదారుల నిర్మాణంతో పాటు వాటి నాణ్యత, మన్నికకు కూడా భరోసా కలగనుంది.ఈ బృహత్తర రహదారి అభివృద్ధి కార్యక్రమానికి ములుగు జిల్లా వేదిక కావడం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గం నుంచే, ఆమె శాఖకు సంబంధించిన రాష్ట్రస్థాయి ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుండటం విశేషం. అటవీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు అధికంగా ఉన్న ములుగు జిల్లాను ప్రారంభ వేదికగా ఎంపిక చేయడం ద్వారా మారుమూల ప్రాంతాల రహదారి అనుసంధానానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం స్పష్టమవుతోంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి మెరుగైన రహదారులే కీలకమన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం ములుగు నుంచే ప్రారంభం కావడం జిల్లాకు గర్వకారణంగా నిలవడంతో పాటు, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

# చిలకానగర్‌లో నయారా పెట్రోల్ బంక్ నిర్వాకం

**వాహనానికి బదులు ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్.. భద్రతా నిబంధనలు గాలికొదిలారా?**

**మండే ఇంధనంతో బంక్ యాజమాన్యం నిర్లక్ష్యమా - ఘటన కనిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదా? పర్యవేక్షణపై ప్రశ్నలు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా? నిబంధనలపై తక్షణ విచారణకు డిమాండ్**



**ఉప్పల్, ఆగస్టు 14 (మీడియా సమావేశంలో ప్రతినిధి సురేష్ ఇడపాక):**
చిలకానగర్‌లోని నయారా పెట్రోల్ బంక్‌లో పెట్రోల్‌ను ప్లాస్టిక్ బాటిల్‌లో నింపుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వాహనాల్లో ఇంధనం నింపాల్సిన పెట్రోల్ బంక్‌లో ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ నింపుతున్న ఘటనపై భద్రతా నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**భద్రతా ప్రమాణాలు ఎక్కడ?**
పెట్రోల్ అత్యంత మండే ఇంధనం కావడంతో దాని విక్రయం, నిల్వ, నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్త అవసరం. అలాంటి ఇంధనాన్ని ప్లాస్టిక్ బాటిల్‌లో నింపుతున్న దృశ్యాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విధంగా ఇంధనం విక్రయించేందుకు నిబంధనల ప్రకారం అనుమతి ఉందా? ఉంటే ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించాలి? అన్న విషయాలను సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.

**బంక్ యాజమాన్యం బాధ్యత ఏంటి?**
బంక్‌లో ఇంధనం నింపే సిబ్బంది భద్రతా నిబంధనలను పాటించేలా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంటుంది. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ నింపుతున్న ఘటన నిజమైతే, దీనిపై బంక్ యాజమాన్యం ఏ విధమైన భద్రతా చర్యలు తీసుకుంది? సిబ్బందికి నిబంధనలపై అవగాహన కల్పించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్క చిన్న నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదం సంభవిస్తే దాని ప్రభావం బంక్‌కే పరిమితం కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలపై పడే అవకాశం ఉంది. దీంతో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని యాజమాన్యం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.




**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**
పెట్రోల్ బంక్‌లలో భద్రతా ప్రమాణాలు, ఇంధన విక్రయ విధానాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ ఎంతవరకు జరుగుతోందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.వీడియో, ఫొటోల్లో కనిపిస్తున్న ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి. బాటిళ్లలో పెట్రోల్ విక్రయానికి అనుమతి ఉందా? నిబంధనలు ఏం చెబుతున్నాయి? బంక్‌లో భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలవుతున్నాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవా?**
అధికారుల తనిఖీలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బంక్ యాజమాన్యం, సంబంధిత సిబ్బంది బాధ్యతపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రత విషయంలో రాజీ పడకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.ఇంధనం విక్రయించే కేంద్రాల్లో భద్రతే ప్రథమ ప్రాధాన్యం కావాలి.. లాభాల కోసం నిబంధనలను పక్కన పెడితే మాత్రం అధికారుల తనిఖీలు, చర్యలు తప్పనిసరిగా ఉండాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది.